ANDHRA JYOTI, Vijayawada Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 9 : సంచిక 3 | విజయవాడ, జులై 3, 1968 బుధవారం | 6 పేజీలు : 12 పైసలు


శివాకమర్షియల్ కార్పొరేషన్
వైష్ణవరోడ్డు, గుంటూరు
ఉక్కు బీరువాలు, ఇనుప పెట్టెలు
మాస్టిటుట్ ఫర్నిచరు,
ఆఫీసు ఫర్నిచరు
mm ఫామ్ పరుపులు
వ్యాపారము.
ఫోన్ 856 (ఆఫీస్) 1326 (రెసి) GEMINI

బియ్యం ధరలను అదుపుచేయడానికి చర్యలు

మార్కెట్టుకు బియ్యం విడుదల చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశం

చౌక దుకాణాలను పునరుద్ధరిస్తున్నట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 2—

ధరల పెరుగుదలను అరికట్టడానికి బియ్యం నిల్వలను మార్కెట్టుకు విడుదల చేయవలసిందిగా జిల్లాకలెక్టర్లను ఆదేశించినట్టు రాష్ట్ర సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

బియ్యం ధరలపై అరగంట చర్చకు మంత్రి జవాబు చెబుతూ కనిచిన మేరకు పదిహేను రోజులలోపు బియ్యం ధరలు పెరుగుతున్నాయని అంగీకరించారు.

పబ్లిక్, ప్రైవేటు, సహకార రంగాల త్రిముఖ పోటీ విధానాన్ని ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నదని మంత్రి అన్నారు. వాటి సామర్థ్యం పైనే ఈ మూడు విధానాలు తమ కాళ్ళపై తాము నిలబడాలని మంత్రి వివరించారు.

"పూర్తిగా కంట్రోల్స్ విధింపు ప్రభుత్వం అభిమతం కాదని నేను స్పష్టపరుస్తున్నాను.

"దానివలన ధరలు పెరగగలవని మాకు తెలుసు. అయితే అదాధ్యతను స్వీకరించే స్థితిలో మేము ఇప్పుడులేము" అని అయన అన్నారు.

ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్యసంస్థ ధరలు మార్కెటు ధరలకంటె హెచ్చుగా లేవని అయన అన్నారు. ప్రభుత్వ ఆహార ధాన్యాల సంస్థ సప్లయిచేసే ముతకరకం బియ్యం ధర 87 రూపాయలకు, మేలిరకం ధర 105 రూపాయలకు మించలేదని మంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

చౌక దుకాణాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నదని, బియ్యం ధరల పెరుగుదలను అరికట్టడానికి "లింక్ పాయింటు" బియ్యం విడుదల చేయడం జరుగుతున్నదని శ్రీ వి. బి. రాజు అన్నారు.

గడ్డు రోజులలోకూడా అవసరాల మేరకు ప్రభుత్వం బియ్యాన్ని సప్లయి చేసుగల స్థితిలో వున్నదని అయన అన్నాడు.

"అవసరమైతే నగరానికి ప్రతి నెల 35 నుంచి 40 వేల టన్నుల వరకు బియ్యాన్ని సప్లయి చేయగల స్థితిలో మేము వున్నాము" అని మంత్రి అన్నారు.

రాష్ట్రం సరిహద్దులలో అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు గైకొంటున్నదని అయన తెలిపారు. మహారాష్ట్రకు బియ్యంతొంగలవాణా జరుగుతున్నట్టు మంత్రి అంగీకరిస్తూ దానిని అరికట్టడానికి చర్యలు గైకొంటున్నామని అన్నారు.

ఇంతకుపూర్వం జరిగిన చర్చనందర్భంలో దాదాపు సభ్యులందరూ అధికధరలను గురించి విర్యాదుచేశారు.

చర్చలో పాల్గొన్న కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎ. భాస్కరరావు, శ్రీ జి. వెంకటరెడ్డి అధిక ధరలను గురించి ప్రస్తావించారు. వంచదార వంపిణీ గురించి దృష్టి జరపాలని శ్రీ వెంకటరెడ్డి కోరారు.

కృష్ణాజిల్లాలోని అన్ని గ్రామాలలోను బియ్యం లభించే ఏర్పాటుచేయాలని శ్రీ ఎ. భాస్కరరావు కోరారు.

చర్చను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రారంభిస్తూ, పంటలు హెచ్చుగా పండినప్పటికి ధరలు పెరుగుదల విస్మయం కలుగజేస్తున్నదని అన్నారు.

వచ్చే సీజన్‌లో పరిస్థితి మరింత దుర్భరంగా పుండగలదని అయన హెచ్చరించారు. గడ్డు రోజులలో సరసమైన ధరకు బియ్యం వంపిణీ జరగగలదనే హామీలేదని, ఇందుకు ప్రభుత్వం లహోర ధాన్యాలసంస్థ పై ఖరీలో హక్కులు రావాలని అన్నారు.

శ్రీ వి. పాలవెల్లి మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో 20 వేల టన్నుల బియ్యం ఎప్పుడు సిల్వాపుంచాలని, గడ్డుపరిస్థితిలో దానిని వినియోగించుకొనడానికి వీలుగా నిల్వపుంచాలని సూచించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. ఎస్. నారాయణ ప్రసంగిస్తూ, నగరం నుంచి జహీరాబాద్‌కు రెండు లేదా మూడు వేల బస్తాల బియ్యం దొంగరవాణా జరుగుతున్నదని దానిని మహారాష్ట్రకు ఎగుమతి చేయడానికి ఉద్దేశించారని అన్నారు.

కంట్రోల్ పున్న రోజులలో బ్లాక్ మార్కెట్‌లో పుంచే ధర ఇప్పుడు పున్నదని అయన అన్నారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) శ్రీ కె. జుచ్చిరాయుడు, (ఎస్. ఎస్. పి) శ్రీ కె. గోవిందరావు (కమ్యూనిస్టు) శ్రీమతి ఈశ్వరీబాయి (రిపబ్లికన్) శ్రీ కె. మునిస్వామి (స్వతంత్ర) ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతంలో పంచదార కొరతను గురించి, బియ్యం అధిక ధరలను గురించి వివరించారు.

మంత్రి జవాబు తరువాత సభ నేటికి వాయిదా పడింది.

న్యూఢిల్లీలో మొన్న మోతరన్ బేకరీన్ అయిదవ విభాగానికి ప్రారంభోత్సవం చేస్తున్న ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి.

లోకంతీరు

"జలకా లాటలలో
మా మురికి వీధులలో
ఏమి హాయిలే, హాలా !
అహ ఏమి హాయిలే హాలా!"

పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాల అభివృద్ధి

ఇండియా ఆకాంక్షిస్తున్నట్టు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 2—

పాకిస్తాన్‌తో స్నేహసంబంధాలను పెంపొందించుకొనాలనే ఇండియా ఆకాంక్షిస్తున్నట్టు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు పునరుద్ఘాటించారు.

ఇండియాలో పాకిస్తాన్ కొత్త హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ నజ్జాబ్ హైదర్ తమ అధికార నియామక పత్రాలను నేటి ఉదయం రాష్ట్రపతి భవన్‌లో, రాష్ట్రపతికి సమర్పించిన సందర్భంగా డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఈ విషయాన్ని స్పష్టం చేయడం జరిగింది.

అన్ని దేశాలతోను ముఖ్యంగా పొరుగు దేశాలతో తన ప్రభుత్వం శాంతియుత సంబంధాలను నెలకొల్పుకొనగలదన్నఆకాంక్షను శ్రీ హైదర్ తమ అధికార నియామక పత్రాలను సమర్పిస్తూ వ్యక్తం చేశారు.

ఇరు దేశాల మధ్య ఏర్పడిన అన్ని వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనాలనే తమ దేశం అభిలషిస్తున్నట్టు శ్రీ హైదర్ చెప్పారు.

రాబోయే శ్రీ హైదర్‌కు రాష్ట్రపతి స్వాగతం చెబుతూ, ఇండియా, పాకిస్తాన్ మధ్యగల సంబంధ బాంధవ్యాలను గురించి ప్రస్తావించారు.

ఇరు దేశాల మధ్య స్నేహసహకారాల వృద్ధికి హైకమిషనర్‌గా మీకిచ్చిన కృషి చేయవలసిందిగా శ్రీ హైదర్‌కు రాష్ట్రపతి కోరారు.

ఇండియా, పాకిస్తాన్ దేశాలు పరస్పర అవగాహనతో, స్నేహ భావంతో వ్యవహరించాలన్నదే తమ ఆకాంక్ష అని రాష్ట్రపతి వివరించారు.

కొండవరియు విరిగి ఒకే కుటుంబంలో నలుగురి మృతి

కాలికట్ సమీపంలో దుర్ఘటన

కాలికట్. జులై 2— కాలికట్ సమీపంలోని పూనూర్‌లో కొండచరియ విరిగిపడడం మూలంగా ఇల్లు కూలి ఒక కుటుంబంలోని నలుగురు సభ్యులు మరణించారు.

అయితే సభ్యులు. చిన్న స్వల్పగాయాలతో ప్రమాదంనుంచి బయటపడ్డారు.

గత వారం రోజులుగా ఆ ప్రాంతంలో భారీవర్షాలు కురుస్తున్నాయి.

ఇంటిప్రక్కనే వున్న కొండచరియ విరిగి పడిన సమయంలో ఆ ఇంటి యజమాని, భార్య, ముగ్గురు పిల్లలు నిద్రపోతున్నారు.

ఆ కొండచరియ విరిగి పడడం మూలంగా అనేక చెట్లు నాశనమయ్యాయి. అందుమూలంగా సమీపాన మూడు ఎకరాల వరిచేలు పుడిబ్బు చేసినట్లు ఇక్కడివారు అంచనా వేస్తున్నారు.

కూలిపోయిన ఇంటిలోని వారిని రక్షించడానికి ప్రక్కనున్న గ్రామస్థులు చేసిన ప్రయత్నం తరిగి రెండుసార్లు కొండచరియ విరిగిపడడంతో అంతరాయం కలిగినట్టు ఆ వార్తను బట్టి తెలుస్తున్నది.

ఆ నలుగురు మృతదేహాలను తరువాత బయటకు తీశారు.

అగస్టులో డిసెంబరులో జరిగే అణ్వాయుధ రహిత సభకు రమ్మని ఉథాంట్ పంపిన ఆహ్వానం టెలిగ్రామును పైనా విప్పి చూడకుండానే తిరగగొట్టినట్టు న్యూయార్క్ వార్త.

ఉక్కు ధరలపై ప్రభుత్వ నిర్ణయం తిరిగి వాయిదా

కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 2— ఉక్కు ధరల హెచ్చింపుపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని మరొకసారి వాయిదావేసింది.

దాన్ని మరింత సమగ్రంగా పరిశీలించవలసిందిగా ఉక్కు మంత్రిత్వశాఖ ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిని కోరింది.

ఈ అంశంపై ఈ కమిటీ తన నివేదికను జులై 8 వ తేదీనాటికి సమర్పించగలదని, ఆ తర్వాత దానిని క్యాబినెట్ ఉపసంఘం పరిశీలిస్తుందని ఉక్కుశాఖ మంత్రి శ్రీ పి. సి. సేఠీ పత్రికలవారితో చెప్పారు.

ఉక్కుధర పెరగడం అనివార్యమైనప్పటికి, దాని ప్రభావం వినియోగదారుపై ఎంత పరుగు పుంటుందన్న విషయాన్ని పరిశీలించవలసి పుంటుందని అయన అన్నారు.

ఉక్కుపై కంట్రోల్‌ను పూర్తిగా తీసివేసే సమస్య లేదని అయన అన్నారు.

చెక్కు పస్తుపుల కొరత కారణంగా ఉక్కు వంపిణీ స్వేచ్ఛగా జరగడానికి ప్రస్తుతం అవకాశం లేదని శ్రీ సేఠీ అన్నారు.

రొమ్మిది పంది అధికర్ స్వాతంత్ర్యోద్యమ నాయకులకు శాసిస్తరీ హైకోర్టు మొన్న ఇరవైయేళ్ళ కారాగార శిక్షను విధించింది.

దళ్ మంత్రివర్గంలో జనసంఘం చేరిక, ఎస్.ఎస్.పి. నిష్క్రమణ

— మధ్యప్రదేశ్‌లో కొత్త పరిణామం

భోపాల్, జులై 2—

మధ్యప్రదేశ్‌లోని సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంలో రెండు నెలల కరువార తిరిగి జనసంఘం చేరింది. పార్టీ నాయకుడు శ్రీ వీరేంద్రకుమార్ సక్సేనా నేడు ఉప ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

జనసంఘం మంత్రివర్గంలో తిరిగి చేరడానికి గంట ముందుగా మంత్రివర్గంలోని ఇద్దరు ఎస్. ఎస్. పి. మంత్రులు రాజీనామా చేయడం జరిగింది.

రాజ్ భవన్‌లో నేటి ఉదయం జరిగిన ఒక ఉత్సవంలో శ్రీ వీరేంద్రకుమార్ సక్సేనా ఉప ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

సంయుక్త విధాయక్‌దళ్ నాయకులు రాజమాత విజయరాజె సింధియా, ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ ప్రభృతులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు. శ్రీ వీరేంద్ర కుమార్ సక్సేనాచే రాష్ట్ర గవర్నర్ శ్రీ కె.సి. రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎస్.ఎస్.పి. మంత్రుల రాజీనామా

మధ్యప్రదేశ్‌లోని దళ్ మంత్రివర్గంలో జనసంఘం తిరిగి చేరడానికి గంట ముందుగా, దళ్‌లోని మరొక భాగస్వామ్య పార్టీ అయిన సంయుక్త సోషలిస్టు పార్టీ భావజాల సమస్యపై మంత్రివర్గం నుంచి తన ఇద్దరు మంత్రులను ఉపసంహరించుకున్నది.

ఇద్దరు ఎస్. ఎస్. పి మంత్రులు శ్రీ లక్ష్మీదాస్, ఘనశ్యామ్ దాస్వార్ రాజీనామా లేఖలను ముఖ్యమంత్రి శ్రీ డి. పి. సింగ్‌కు, గవర్నర్ వంపి పెట్టు తెలుస్తున్నది.

అసెంబ్లీలో ఎస్. ఎస్. పి. గ్రూపు నాయకుని ప్రకటన

సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంలోని ఎస్. ఎస్. పి. కి చెందిన మంత్రులిద్దరు తమ రాజీనామాలను నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డికి సమర్పించగలరని అసెంబ్లీలో ఎస్. ఎస్. పి. గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. పి. భాస్వారియా నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

భూమిస్వాధీనం రద్దు చేస్తూ ఒక అర్డినెన్సును జులై 1 వ తేదీలోగా జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున ఇట్టి పద్ధతి గైకొనవలసివచ్చినట్టు అయన తెలిపారు.

ఈ ఇద్దరు ఎస్. ఎస్. పి. మంత్రులు కచ్ సత్యాగ్రహంలో పాల్గొనే నిమిత్తం

(మిగతా 4 వ పేజీలో)

ఎన్నికలకు ముందు వార్డుల విభజన

మునిసిపల్ చట్టం సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 2—

పది సంవత్సరాలకు ఒక పర్యాయం జరుగు మునిసిపల్ ఎన్నికలకు ముందు వార్డుల పునర్వ్యవస్థీకరణకు వీలుగా మునిసిపాలిటీల చట్టం సవరణను నేడు అసెంబ్లీ ఆమోదించింది.

సవరణ బిల్లుపై చర్చకు మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు జవాబు చెబుతూ మునిసిపాలిటీల చట్టంలో వున్న కొన్ని లోపాలను సవరించే ముసాయిదా బిల్లును న్యాయ శాఖపరిశీలనకు పంపినట్టు చెప్పారు.

జనసభ ప్రాతికదికపై వార్డులను విభజించాలని చర్చలోపాల్గొన్న హెచ్చుమంది సభ్యులు సూచించారు.

కొన్ని పారిశ్రామిక వాడలను, కాలనీలను మునిసిపాలిటీలుగా ప్రకటించే సవరణ బిల్లును, టౌన్ ప్లానింగ్ విస్తరణ, సవరణ బిల్లును ప్రాంతీయ సంహానికి పంపాలని నేడు శాసనసభ నిర్ణయించింది.

కొత్తగూడెం పట్టణం మునిసిపల్ ప్రాంతంగా ప్రకటించవలసి వీలుగా మునిసిపాలిటీల సవరణ బిల్లును చూపాందించడం జరిగింది. కొత్తగూడెంలో పారిశ్రామిక విషయాలను సింగరేణి కాలరీస్ యాజమాన్యం వారు చూస్తున్నారు. ఇకముందు ప్రభుత్వం కమిటీని నియమిస్తుంది.

సాంకేతిక పదాలకు తెలుగు అనువాదం

అన్నిటికి వర్తించే కొన్ని సాధారణ సూత్రాలను రూపొందించాలని సూచన

అధికారభాషపై అసెంబ్లీకి మంత్రి శ్రీ నరసింహారావుచే శ్వేతపత్రం సమర్పణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 1—

సాంకేతిక పదాలను, చట్టాలను తెలుగు భాషలోకి అనువదించడానికి, కొన్ని సామాన్య సూత్రాలను రూపొందించాలని అధికార భాషను సంబంధించిన వ్యవహారాన్ని నిర్వహిస్తున్న మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు అసెంబ్లీలో సూచించారు.

అధికార భాషపై 92 పేజీల శ్వేతపత్రాన్ని నేడు అసెంబ్లీకి సమర్పించారు.

అధికారయుతమైన అంశాలను తెలుగులోకి అనువదించడం కష్టమైనదని అని అయన అన్నారు.

న్యాయశాస్త్రంకూడా సాంకేతిక విషయమని, ఒక విధంగా చూస్తే శాస్త్రీయ విషయాలకంటె న్యాయశాస్త్రం మరింత సాంకేతికమైనదని, శాస్త్రీయ సూత్రాల యథ వ్యాఖ్యానం పరిమితమైనదని అన్నారు.

న్యాయశాస్త్రీయ విషయాలను ఎప్పటికప్పుడు వ్యాఖ్యానం చూపుతుంటుందని, ఇది ముఖ్యమైన విషయమని అయన అన్నారు.

న్యాయశాస్త్రీయ విషయం వ్యాఖ్యానం మెక్కువ మంది అస్తులు. హక్కులకు సంబంధించిన అంశాలపై తీవ్రమైన ప్రభావం కలిగిపుంటుందని అయన అన్నారు.

అందుచే అన్నింటికి వర్తించే సాధారణ సూత్రాలను రూపొందించాలని అయన అన్నారు.

అనువాదానికి అనుసరించదగు సమానాలు తయారుచేయాలని రాష్ట్రప్రభుత్వం అనక్తిలో వున్నదని అయన అన్నారు.

న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలను అనువదించడంలో అనేక ముఖ్య అంశాలను దృష్టిలో పుంచుకొనాలని శ్రీ పి. వి. నరసింహారావు తెలిపారు. అట్టి భాష స్పష్టంగా, అమోదయోగ్యంగా, అర్థవంతంగా సమానంగా పుండాలని అయన అన్నారు. వీటిలో ఏ ఒక్క అంశానికైనా హెచ్చు ప్రాధాన్యం వస్తే, మిగిలినవి దెబ్బతినగలవని అయన అన్నారు. అట్టి సందర్భంలో వివాదాలు ఏర్పడగలవని, ఇప్పటికే తెలుగు తర్జుమాలలో అట్టి వివాదాలు వస్తున్నాయని అయన అన్నారు.

తెలుగులో అనువదించిన చట్టాలను అధికారయుతంగా ప్రచురించడానికి ముందు వాటి విషయమై ప్రజలలో చర్చ జరగడం వాంఛనీయమని మంత్రి అన్నారు.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో శ్వేతపత్రాన్ని అసెంబ్లీకి సమర్పించడం జరిగింది.

27 శాఖలలో కొన్ని స్థానాలలో కొన్ని వ్యవహారాల విషయంలో తెలుగు అధికార భాషగా వాడాలని ప్రభుత్వం ఆదేశించింది.

తెలుగు అధికార భాషగా 1966లోనే ప్రభుత్వం ప్రకటించింది.

తెలుగు అధికార భాషగా క్రీస్తు శకం ఆరవ శతాబ్దంలో పున్నట్టు ఆధారాలున్నాయని అయన అన్నారు.

క్రీస్తు శకం ఆరంభానికి ముందే తెలుగు భాష వున్నదని మంత్రి అన్నారు.

శ్వేత పత్రం సమర్పిస్తూ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ విషయం చెప్పడించారు.

ఆరవ శతాబ్దం చివరి భాగంలో ఆంధ్ర రాజులు రాజ్య దేశాలను తెలుగు భాషలో యివ్వడం జరిగిందని అన్నారు.

రేనాడు తెలుగు చోళ రాజుల వంశం వారు రాయిత రచన లదేశాలను తెలుగు భాషలో ఇవ్వడం జరిగింది.

కడప, చిత్తూరు జిల్లాలను రేనాడు అని అప్పుడు పిలిచేవారు.

క్రీస్తుశకం 625 నుంచి 1070 వరకు నాలుగు శతాబ్దాలపాటు తెలుగు దేశాన్ని పరిపాలించిన తూర్పు చాళుక్య వంశంవారు తెలుగును ప్రత్యేకంగా అధికార భాషా హోదాను ఇచ్చారని మంత్రి శ్రీ నరసింహారావు తెలిపారు.

పదవ శతాబ్దం అర్ధభాగంనుంచి తెలుగు భాషను పరిపాలన యంత్రాంగం నిర్వహణలో వినియోగించినట్టు చెప్పవచ్చునని అయన అన్నారు.

పేంగి రాజధానిగా రాజమహేంద్రవరం తూర్పు చాళుక్యులు ఈ విషయంలో ముందడుగు వేశారని అయన అన్నారు.

ఈ రాజుల పరిపాలనలోను కొలువులో సంస్కృతానికి గౌరవ స్థానం పుండేదని కూడా అయన అన్నారు.

పరిపాలన తెలుగు భాషలో జరిగినప్పుడు భర్త జానపదాలు తెలుగు భాషలోనే పుండేవి.

లిఖిత సమకాలీనము (13 వ శతాబ్దం) శ్రీ కేతన దర్శ శాస్త్రాన్ని అనువదించవలసిన అవసరం వస్తుందని భావించడం సమస్యా మంత్రి ఈ నిర్ణయానికి వచ్చారు.

విజయనగర సామ్రాజ్యం పతనంవరకు తెలుగు (సంస్కృత భాషను స్వేచ్ఛగా వినియోగిస్తూ) అధికార భాషగా వున్నదని అయన భావిస్తున్నారు.



1968 జులై 3 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ సప్తమి
సప్తమి : ఉ॥ 8.51 అష్టమి : తె॥ 5.24
హస్త : రా॥ 3.07
వర్జ్యం : మ॥ 11.55 నుంచి 1.29 వరకు
• • •
1968 జులై 4 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ నవమి
నవమి : రా॥ 3.28 చిత్త : రా॥ 1.58
వర్జ్యం : మ॥ 10.44 నుంచి 12.16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మూడవ కమ్యూనిస్టుపార్టీ

ఒకటి రెండైనప్పుడు రెండు మూడు కావడానికి ఎంతసేపు కావాలి? త్వరలో మూడు నాలుగైనా ఆశ్చర్యంలేదు.

చాలా కాలంగా ఏకశిలా నిర్మాణంగా వుంటూ వచ్చిన ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ నాలుగేళ్ళక్రింతట రెండుముక్కలైంది. ఇప్పుడు వాటిలో ఒక ముక్క తిరిగి రెండుముక్కలైంది. మార్క్సిస్టులనబడే కమ్యూనిస్టు అతివాదుల పక్షంనుంచి ఉగ్రవాదుల పార్టీ ఒకటి ఉద్భవించింది.

కమ్యూనిస్టులకు తొలినుంచి ప్రధానకేంద్రాలలో ఒకటైన ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఉగ్రవాదుల పార్టీ ఆవిర్భవించినప్పటికి, ఇది అఖిలభారత స్థాయిలో విస్తరించే అవకాశం లేకపోలేదు. పశ్చిమ బెంగాల్‌లోను, కేరళలోను మార్క్సిస్టు నాయకత్వంలో తగాదా పడుతున్న ప్రబల వర్గాలున్నాయి. ఇవి కూడా ఆంధ్ర ఉగ్రవాదులవలెనే మార్క్సిస్టు పార్టీనుంచి విడిపోవచ్చు. ఆ తర్వాత అఖిల భారత పక్షం ఒకటి ఏర్పడవచ్చు. అయితే, ఇందుకు మరికొంత కాలం పడుతుందని ఆంధ్ర పార్టీనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి చెబుతున్నారు. అఖిల భారతపక్షం స్థాపనకోసం ఒక సమన్వయ సంఘం కూడా మొన్న విజయవాడలో ఏర్పాటైంది.

మార్క్సిస్టు పార్టీ ఈవిధంగా ఎందుకు చీలిపోయిందనే విషయమై రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. కేవలం నాయకత్వపు తగాదాగా దీన్ని కొట్టివేయడం తగదేమో. ఒకప్పుడు తనకు అంతగా ఇష్టం లేకపోయినా, శ్రీ సుందరయ్యపై వ్యక్తిగత విశ్వాస ప్రపత్తి కొద్దీ కమ్యూనిస్టు పార్టీ నుంచి విడివడిన శ్రీ నాగిరెడ్డి బలమైన కారణమేదో లేనిదే ఇప్పుడు మార్క్సిస్టుల నుంచి విడిపడి పుంటారా? సిద్ధాంత సంబంధమైన ప్రబల విభేదాలు వుంటే వుండాలి.

చైనా, రష్యాల మధ్య విరోధాలు వచ్చినప్పుడే ప్రపంచంలోని కమ్యూనిస్టు పార్టీలలో చీలికలు వచ్చాయి. ఇండియన్ కమ్యూనిస్టు పార్టీలో ఒకవర్గం రష్యా మార్గాన్ని, మరొకటి చైనా మార్గాన్ని అవలంబించాయి. మార్క్సిస్టులు రష్యాను రివిజనిస్టుగా తిట్టిపోశారు. అసలైన కమ్యూనిస్టు పార్టీ చైనాదే నన్నారు.

అయితే, వారి రష్యన్ వ్యతిరేకత, చైనీస్ అనుకూలతలలో ఇటీవల కొన్ని మార్పులు వచ్చినట్టు కనిపిస్తుంది. రష్యా రివిజనిస్టు అయినా, సామ్రాజ్యవాద దేశం కాదని, అది అమెరికాతో లాలూచీ పడడంలేదని మార్క్సిస్టు అగ్రనాయకుల ప్రస్తుత సిద్ధాంతం. తమ పార్టీ స్వతంత్ర మార్గాన్ని అనుసరిస్తుంది కాని, చైనా జోక్యాన్ని సహించబోదని కూడా వారు హెచ్చరిస్తున్నారు.

చైనా మార్గమే ఏకైక మార్గమని ఇన్నాళ్ళు చెబుతూ వచ్చి, ఇప్పుడు స్వతంత్ర మార్గమనడం ఉగ్రవాదులకు గిట్టలేదు వారు మార్క్సిస్టు నాయకత్వంపై తిరుగుబాటు చేయడానికి ఇదొక కారణమై వుండాలి.

ఇక "క్రాంతిజీ" విషయంలో కూడా అభిప్రాయ భేదాలు వచ్చివుండాలి. విప్లవాత్మక చర్యలను అవలంబించ వలసిన మార్క్సిస్టుపార్టీ పార్లమెంటరీ పద్ధతులలో మునిగి తేలుతున్నదని ఉగ్రవాదుల ఆరోపణ. పశ్చిమ బెంగాల్‌లో నక్సల్‌బారీ సంఘటనల నాటినుంచి ఉభయ వర్గాలలోను ఈ అభిప్రాయభేదాలు బాహాటంగా వ్యక్తమవుతున్నాయి. నక్సల్‌బారీ తిరుగుబాటును మార్క్సిస్టు నాయకులు సమర్థించలేదు. దాన్ని తీవ్రవాదుల చర్యగా వర్ణించారు. విప్లవ చర్యలకు సిద్ధంకాకుండా కేవలం పార్లమెంటరీ పద్ధతులను అనుసరించదలిస్తే వేరే మార్క్సిస్టు పార్టీ దేనికని ఉగ్రవాదుల ప్రశ్న.

ఏమైనా, చైనా, రష్యాల పట్ల అనుసరించవలసిన వైఖరిలోను, దేశంలో వివిధ సమస్యల పట్ల అవలంబించవలసిన వ్యూహ పద్ధతులలోను మార్క్సిస్టులకు, ఉగ్రవాదులకు ఏకాభిప్రాయం కుదరనట్టు స్పష్టంగానే కనిపిస్తున్నది. అయితే, ఉగ్రవాదుల కార్యక్రమ స్వరూపం ఏ విధంగా వుంటుందో ఇంకా తేటతెల్లం కావడంలేదు. వారిలోను పార్లమెంటేరియన్లు వున్నారు. వారు పార్లమెంటరీ పద్ధతులకు స్వస్తి చెప్పి నక్సల్‌బారీలో వలె తిరుగుబాటు చర్యలకు దిగుతారా? విప్లవం ఒకరు బలవంతాన తీసుకువస్తే వచ్చేది కాదని, పరిస్థితులు పరిపక్వమైనప్పుడే అది వస్తుందని, ప్రజలను విప్లవోన్ముఖులను చేయడమే తమ కర్తవ్యమని శ్రీ నాగిరెడ్డి చెబుతున్నారు. అంటే ఒకవంక పార్లమెంటులో, శాసనసభలలో వుంటూనే, ప్రజలకు విప్లవపాఠాలు నేర్పుతారా? అయితే, వీరికి మార్క్సిస్టులకు భేదం ఏమిటి? విప్లవం ఇప్పుడప్పుడే వచ్చేది కాదనడంవల్ల ఉగ్రవాదులలో అత్యుగ్రవాదులు విడిపోయి నాలుగవ కమ్యూనిస్టు పార్టీని నెలకొల్పుతుంటారేమో.

మార్క్సిస్టులు విడిపోవడంతో కమ్యూనిస్టు పార్టీ బలహీనపడింది. ఉగ్రవాదులు వేరు కావడంతో మార్క్సిస్టుపార్టీ బలం తగ్గుతున్నది. ఈ పరిణామం ప్రజాస్వామ్యాభిమానులు హర్షించదగింది.

అమెరికా, రష్యాల ప్రకటనలు

ప్రెసిడెంట్ జాన్సన్, ప్రధాని కోసిగిన్‌లు మొన్న చేసిన ప్రకటనలతో నిరాయుధీకరణ చర్చలు కొత్త ఘట్టంలో ప్రవేశిస్తున్నవి. ఇది శుభపరిణామం.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందంపై వివిధ దేశాల సంతకాల సమయంలో ఈ ప్రకటనలు వెలువడ్డాయి. ఎదురు దాడికి, ఆత్మరక్షణకు కూడా పనికివచ్చే వివిధ ఆయుధాలను తగ్గించడం, వాటిపై పరిమితి విధించడం గురించి చర్చలు జరపాలని అమెరికా, రష్యాలు ఏకాభిప్రాయానికి వచ్చినవని ఆ ప్రకటనల సారాంశం.

అమెరికా, రష్యాలు కడచిన రెండు దశాబ్దాలుగా ఆయుధాల ఉత్పత్తి పోటీలో నిమగ్నమైవున్నాయి. ఒకదాన్ని మించి ఒకటి ఆయుధాలను నిర్మిస్తున్నాయి ఇవి సాధారణాయుధాలైతే అంతగా ఆందోళన పడనక్కరలేదు. అవి నిర్మిస్తున్నవి అణ్వాయుధాలు. అంతకంతకు మహాశక్తివంతమైన అణ్వాయుధాలు రూపొందుతున్నాయి. మొత్తం ప్రపంచాన్ని భస్మీభూతం చేయగల పాటి అయుధాలు ఇప్పటికే తయారైనాయి.

ఇంతేకాక, ఈ ఆయుధాలను ప్రయోగించడానికి అవసరమైన సాధనాలను నిర్మించడంలో కూడా అమెరికా, రష్యాలు పోటీ పడుతున్నాయి. వీటికితోడు అటువంటి సాధనాల నుంచి తమ్ము తాము రక్షించుకొనడానికి పనికివచ్చే సాధనాలను కూడా అవి తయారు చేస్తున్నాయి.

కొన్ని అంచనాల ప్రకారం అమెరికావద్ద 1054 ఖండాంతర వేధు లుండగా, రష్యావద్ద వెయ్యి వున్నాయి. అమెరికా వద్ద 41 అణు జలాంతర్గాములు, రష్యా వద్ద 50 అణు జలాంతర్గాములు వున్నవట. ఇదేవిధంగా కొన్ని హెచ్చు తగ్గులతో ఉభయదేశాలు ఆయుధోత్పత్తిలో పోటీపడుతున్నాయి.

పోతే, రష్యా తన నగరాలను అణ్వస్త్రాల దాడి నుంచి రక్షించుకొనడానికి "ఎబిఎం" అనబడే అధునాతనమైన రాకెట్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నది. అమెరికా కూడా వీటిని ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల యోచిస్తున్నది.

ఇదంతా విపరీతమైన ఖర్చులో కూడిన పోటీ. ఒకరిని చూచి మరొకరు ఆయుధాలనేమి, ఆయుధ ప్రయోగ సాధనాలనేమి రకరకాలుగా పెంచుకుంటూపోవడంవల్ల యుద్ధభీతి వెనుకపట్టడంలేదు సరికదా, నానాటికి హెచ్చుతున్నది. మొత్తం ప్రపంచ క్షేమాన్ని రెండుదేశాల చేతికి అప్పగించినట్టు అవుతున్నది. ఏ ఒక్కదేశం ఏ పొరపాటువల్ల తొందర పడినా మహాఘోరమైన ప్రపంచయుద్ధం తటస్థించే ప్రమాదం ఏర్పడింది.

ఇందువల్ల ఈ పోటీని ఆపివేయడానికి మార్గాలను ఆలోచించాలని అమెరికా, రష్యాలు నిశ్చయించడం ముదావహమే. అణ్వస్త్రాలను, వాటి ప్రయోగ సాధనాలను ఉత్పత్తి చేయకుండా నిలిపివేయడం, ఇప్పుడున్నవాటిని తగ్గించుకొనడం, వాటిపై పరిమితిని విధించడం-ఈ విధంగా అంచెలంచెలుగా ఒప్పందాలు కుదిరి ప్రపంచానికి యుద్ధభీతిని లేకుండా రెండు అగ్రదేశాలు చేయగలిగితే తప్ప ఇటీవలి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందానికి అర్థం వుండదు ఆ ఒప్పందం తమ స్వార్థప్రయోజనాలకోసం కుదుర్చుకున్నది కాదని నిరూపించడానికి అమెరికా, రష్యాలు అణ్వస్త్రాల తగ్గింపుకు కూడా అంగీకరించాలి

సోషలిజానికి నిర్వచన మేమిటి?

జులై 12వ తేదీ మద్రాసు విచ్చేసిన కాంగ్రెసు ముఖ్యమంత్రులకు, తమిళనాడ్ కాంగ్రెసు విందుచేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ఆవడి కాంగ్రెసులో సోషలిజాన్ని తన ధ్యేయంగా కాంగ్రెస్ స్వీకరించినప్పటికి, దాని నిర్వచనం జరగలేదని, అది జరగడం అవసరమని అన్నాడు.

ఇది మంచి సూచనే. కాంగ్రెసువారికే కాదు, దేశంలో చాలామందికి ఈ అనుమానం వున్నది. చాలామందికి సోషలిజం అంటే తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదు. సోషలిజం అంటే సమానత్వాన్ని తెచ్చేదని చాలామంది భావిస్తారు. అది ఉద్దేశించబడింది అందుకే. కాని అలా జరగడంలేదు. దానివల్ల జరగదు. ఇందుకు రెండవ ప్రపంచ యుద్ధానంతర చరిత్రే సాక్ష్యం.

మొదట సోషలిజమంటూ చరిత్రలో ఒకటి వుండేది. దాన్ని ప్రతిపాదించిన మనిషి కారల్ మార్క్సుకే దక్కింది. అంతకు మించి మరొక సోషలిజం లేదు. కాదు, మరి మరొక సోషలిజం అంటే, అది సోషలిజం కాదు. మరొక "ఇంజం" కావచ్చు. అయినా, పేరులో లేదు, అది దేనిని లక్షిస్తుంది? ఆ లక్ష్యాన్ని ఎలా సాధించబోతుంది? అన్నవే ప్రధానమైనవి. కారల్ మార్క్సు విధానాన్ని మనం త్రోసిరాజనవచ్చు. ఆయన లక్ష్యాన్ని మనం ఆమోదించవచ్చు. అనగా సాంఘిక న్యాయం, సమానావకాశాలు. అయితే మన విధానమేమిటి? ప్రజాస్వామిక విధానం. ప్రజాస్వామిక విధానంద్వారా సోషలిజం సాధ్యమా? ప్రజాస్వామికం వికేంద్రీకరణ, వ్యక్తి శ్రేయస్సులను ఆధారం చేసుకొని బయలుదేరింది సోషలిజం; కేంద్రీకరణను, సమష్టి శ్రేయస్సును పురస్కరించుకొని లక్షించబడింది. ఈ రెండిటికి సమన్వయం కుదురుతుందా? వికేంద్రీకరణకు, కేంద్రీకరణకు పొత్తు ఎలా కుదురుతుంది? వ్యక్తిభావానికి, సమష్టిభావానికి చుట్టరికం ఎలా కుదురుతుంది? దేనినో ఒక దానిని విడిచిపెట్టి మరొక దానిని చేబట్టక తప్పదు.

మనది ప్రజాస్వామ్యం అయినప్పుడు, సోషలిజం ఎలా వాంఛనీయం? కేంద్రీకరణను మనం కోరుకోగలమా? వ్యక్తిని కొరగానివానిని చేసి, సమష్టిభావాన్ని మనంవాంఛించగలమా? అలాంటప్పుడు సోషలిజం మనకు ఆదర్శం ఎలాగాగలదు? దాన్ని గురించి

శ్రీ

కోగంటి సుబ్రహ్మణ్యం

తలను బద్దలు కొట్టుకోవలసిన అగత్యమేమున్నది? అంతమాత్రాన, సాంఘిక న్యాయాన్ని, సమానావకాశాలను ఇచ్చే ఆదర్శం కోసం అన్వేషించవద్దని కాదు. కేపిటలిజమే శరణ్యమని కాదు. సోషలిజం ఆ పైలక్ష్యాలలో ఐయలుదేరినా, వాటిని సాధించలేక పోయింది.

అసలు సోషలిజం అంటే, మార్క్సు నిర్వచనం ప్రకారం "ఉత్పత్తి, పంపక, మారక సాధనాలను సమాజపరం చేయడం" దానిలో దోపిడి అంతరించి దారిద్ర్యం మటుమాయమైపోతుందని కారల్ మార్క్సు కలలుగన్నాడు. కాని, ఆచరణలో అలా జరగలేదు. దారిద్ర్యం, దోపిడీలు అంతరించలేదు. పున్నకాస్త స్వేచ్ఛను మానవుడు పోగొట్టుకున్నాడు. కాకపోతే కార్మిక నియంత్రత్వాన్ని ఆయన మార్గంగా చూపాడు. ఏ మార్గాన్ని అనుసరించినా జాతీయకరణ సదస్సును పరిష్కరించదం లేదు. అందుకు భిన్నంగా మరో మార్గాన్ని చూసుకోవలసి వుంది. అదే నేటి నైతిక విషయస్థితి.

ఈ విషయస్థితి ప్రపంచ మంతటా అలముకొని వుంది. ఆ స్థితే కాంగ్రెసుకు కూడా వచ్చింది. దానికి దాని లక్ష్య మేమిటో, దాని పర్యవసాన మేమిటో తెలియదు, శ్రీ బ్రహ్మానందరెడ్డి వంటి వారు ఈ విషయాన్ని పునరా లోచించాలి. అందుకై అవసరమైన త్యాగం చెయ్యాలి. అప్పుడే దేశానికి మోక్షం. కేవలం సోషలిజాన్ని గురించి కలలు కంటూ దానిని నిర్వచనం కోసం పట్టు బట్టేకన్నా, సాంఘికన్యాయాన్ని, స్వేచ్ఛను, సమానావకాశాలను ఇచ్చే మరొక పంథాను గురించి ఆలోచించడం చేలు.

సోషలిజం, కమ్యూనిజాలను తేడా ఏమిటి. రెండూ కవలలంటివి. ఒకటి మొదటిదశ రెండవది చివరిదశ. ఒకటి ఒకని శక్తినిబట్టి పనిచేయమంటుంది. దానిని బట్టి అతని చేతనాన్ని నిర్ణయించాలంటుంది. మరొకటి నియమిత గంటలను బట్టి పని చేయమంటుంది. అతని అవసరాన్నిబట్టి ఇవ్వాలంటుంది. ఈ తేడా తప్ప వాటిలో భేదంలేదు. రెండూ చేరనుకోవడం పొరపాటు. రెండింటి ప్రాతిపదిక జాతీయకరణే.

అదనపు విలువ దోపిడీకి చిహ్నంగా మార్క్సు నిర్వచించాడు. అది పెట్టుబడిదారి దేశాలలో పెట్టుబడిదార్లకు చెందుతుంది. దాన్ని జాతీయకరణ చేస్తే సరిపోతుంది. అభిప్రాయపడ్డాడు. అంటే సోషలిస్టు దేశాలలో ప్రభుత్వం అదనపు విలువను పొందుతూవుంది. ఆవిధంగా పెట్టుబడిదారీ స్థానే తాను అదనపు విలువను కైవసం చేసుకుంటూవుంది. అయితే, అదనపు విలువ లేకుండా సమాజం మనదు. అభివృద్ధి చెందజాలదు. కనుక అదనపు విలువ ఎంతోకొంత ఏ సమాజంలోనైనా వుండితీరాలి; వుండక తప్పదు. కాని, మార్క్సు అదనపు విలువసూత్రం ప్రకారం పుంతవాదికి విలువలేదు. అందుచేత మార్క్సు అదనపు విలువ సూత్రం లోపభూయిష్టమైనదే. అంతమాత్రంచేత దోపిడి జరగదనికాని, జరగడంలేదని కాని చెప్పడం కాదు. అదనపు విలువ మానవ శ్రేయస్సుకు ఎంత ఎక్కువ ఉపయోగపడుతున్నదన్నదే ప్రధానం. అవిధమైన లర్థిక వ్యవస్థ కావాలి, అందుకు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలోని లోటును మనం దుంబుగుర్తించాలి.

సౌభాగ్యాభివృద్ధి దళం — మద్రాసు రాష్ట్రంలో కొత్త సేన

మద్రాసు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో ఓరిక్కాడుగ్రామంలో ఉన్న 350 ఎకరాలకు నీరు సరఫరా చేయడానికి అనువయిన చెరువు ఒకటి ఉంది. అయితే సాధారణంగా దానిలోనీరు పొలాలకు పెట్టేందుకు సరిపోదు. ఈ లోటు తీర్చడానికి ఇటీవలే ఒక సరఫరాకాలువ తవ్వాడు. భారతదేశంలో ఇలాంటి పంటకాలువలు వేల సంఖ్యలో ఉంటాయి, ఇక్కడ ఈ కాలువ సంగతి ప్రత్యేకంగా పేర్కొనవలసిన పని ఏమిటి అని మీరడుగవచ్చు. అందుకు కారణం ఉంది, దేశంలో రకరకాల "సేన"లు బయలుదేరి ఆందోళన కల్గిస్తున్న ఈ రోజుల్లో, పరికొత్త సేన ఒకటి ఏర్పాటై నిర్మాణాత్మకమైన కృషి సాగించడానికి పూనుకున్నది. ఆ కృషికి ఒక నిదర్శనమే ఈ పంటకాలువ.

తమిళంలో ఈ సేనకు గల పేరును, "సౌభాగ్యాభివృద్ధిసాధక దళం" అని అనువదించుకోవచ్చును. మద్రాసు ముఖ్యమంత్రి 1967 జూన్ 17 వ తేదీ రాత్రి శాసనసభలో ఈ దళం ఏర్పాటును గురించి అది సాధించదలచిన లక్ష్యాలను గురించి ఒక ప్రకటన చేశాడు. కనీసం ఏ కొన్ని వేల మందో ప్రజల ఉమ్మడి శ్రేయోభివృద్ధి కోసం ఎప్పుడో ఒక గంటసేపు పాటుబడగలిగితే అభ్యుదయకరమైన నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని నమ్మకంతో అలా చేయడానికి వీలు కల్పించేందుకై మద్రాసు ప్రభుత్వం ఈ దళాన్ని ఏర్పాటు చేసింది. అరంభంలో ప్రతి జిల్లాలోను ఒక వెయ్యి మందితో ఈ దళం ఏర్పాటవుతుంది. ప్రభుత్వం వీరికి ప్రతిఫలం అంటూ ఏదీ ముట్టచెప్పదు. పనికి అవసరమైన పరికరాలను సరఫరా చేస్తుంది. పరోపకారులను చదువు నేర్పడం, బంజర్లను సేద్యానికనువుగా అభివృద్ధి పరచడం, పంట చెరువులకు, రహదార్లకు మరమ్మతులు చేయడం వంటి పనులను ఈ దళం చేపడుతూ ఉంటుంది. అందుకు సంబంధించిన ప్రభుత్వశాఖలవారు, సాంకేతిక నిబ్బంది, వీరికి అవసరమైన విధంగా తోడ్పడుతూ వుంటారు.

ఈ ఓరిక్కాడు పంటకాలవ నిర్మాణాన్ని అలాంటి మరో రెండు పథకాలను పూర్తిగా స్వచ్ఛంద విరాళాలతోను, కాయకష్టంతోను జరిపించారు. వ్యవసాయోత్పత్తిని అధికం చేయడంవల్ల ప్రాధాన్యం చూపడమంటూ జరిగిన, పల్లెప్రాంతాలలో ప్రజలకు ఇతోధిక సౌకర్యాలను కల్పించడానికి కూడా ఈ దళం పాటుబడుతుంది. పేరత్తూరు అనే గ్రామానికి చెందిన హరిజనవాడలో, మొత్తం 2000 అడుగుల నిడివిగల రోడ్లు వేశారు. రోడ్ల ప్రక్కన మడుగు కాలువలు కూడా ఏర్పాటుచేశారు. షేలపరం బ్లాకులో గ్రామస్థులు తమ పిల్లలకోసం పాఠశాల భవనాలను నిర్మించే పనికి పెద్దఎత్తున పూనుకున్నారు. అలాంటి కార్యక్రమాలు ఇరవై మూడింటిని ఈ విలేకరి స్వయంగా చూచాడు, వీటి నిర్మాణానికవసరమైన సామగ్రిని ప్రభుత్వం పని పరిశోధనా నిలయంనుంచి సరఫరా చేశారు. మేలిరకం విత్తనాలను పంపించి ఇవ్వడానికి ప్రభుత్వ ఆధ్వర్యాన గల విత్తనాల క్షేత్రం ఉపకరిస్తున్నది.

అధికోత్పత్తి సాధనకు అవసరమైన సౌకర్యాలను వ్యవసాయదారులకు కలుగచేయడానికిగాను పంచాయతీ రాజ్య సంస్థలు తమ నిధులను వీలున్నంత వరకు ఉపయోగించేందుకు వీలుగా వార్షిక ప్రణాళికను ఇక్కడ కూడా అమలు జరుపుతున్నారు.

సౌభాగ్యాభివృద్ధి సాధక దళం ఎంతో చక్కటి ప్రయోజనకరంగా పని సాగిస్తూన్నట్లు రాష్ట్రమంతట నుంచి వార్తలు అందుతున్నాయి. ఈ దళం ఏర్పాటైన మొదటి సంవత్సరం 1967-68 లో నరుకు సాగుభూమలను సరఫరా చేయడానికై ప్రభుత్వం పది లక్షల రూపాయలను కేటాయించింది. ఈ సొమ్ము యావత్తు ఖర్చయింది. దాదాపు 28,000 మంది స్వచ్ఛంద సేవకులు, తమ కాయకష్టంతో దాదాపు 17½ లక్షల రూపాయల విలువగల పని జరిపించారు.

"గాంధీజీ కనక ఈనాడు సజీవులుగా వుంటే ఈ కృషిని మనసారా దీవించి వుండేవాడు" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఒకానొక సందర్భంలో వ్రాశారు.

—ఒక విలేకరి

వార్తల లోని వ్యక్తి

ఒకప్పుడు టీచర్ : నేడు ఫ్రెంచి ప్రధాని

శ్రీ జార్జి పాంపిడో

ఫ్రెంచి రాజకీయాలలో డిగోల్ పేరు చెప్పగానే పాంపిడో పేరు కూడా జ్ఞాపకం వస్తుంది. మరి, పాంపిడోను డిగోల్ "సారథి, సచివుడు, గురువు..."

మొన్న జరిగిన ఫ్రెంచి జనరల్ ఎన్నికలలో మొట్టమొదట గెలిచినట్టు ప్రకటించబడినవారిలో పాంపిడో ఒకరు, ఈసారి ఆయన కింతటిసారికంటె ఏడు వేల ఓట్లు హెచ్చు మెజారిటీతో ఎన్నికైనారు. ఇంద పల్ల తిరిగి ప్రధానిగా ఆయనే వుండగలరని చెప్పవచ్చు. అంతేకాక, రాజకీయంగా కూడా ఫ్రాన్సుకు "కంటిన్యుటీ" లభిస్తుంది. ఎందువల్లనంటే, ముందే చెప్పినట్టు డిగోల్‌కు పాంపిడో నమ్మినబంటు.

ఈ పది సంవత్సరాలలో పాంపిడో రాజీనామా చేస్తానని అనేక పర్యాయాలు వదంతులు చెలువడ్డాయి. కాని, ఎప్పటికప్పుడు డిగోల్ ఒత్తిడిపై ఆయన అధికారంలో వుంటున్నాడు. మొన్న ఫ్రాన్సులో కల్లోలాలు జరిగినప్పుడు కూడా ఆయన రాజీనామా చేస్తారన్న వదంతులు వచ్చాయి. కాని, డిగోల్‌తోపాటు ఆయన కూడా అధికారాన్ని అంటిపెట్టుకున్నాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభ మయ్యే సమయానికి పాంపిడో మార్సెయిల్స్‌లోను, పారిస్‌లోను ఉపాధ్యాయుడుగా పని చేశాడు. తదనంతర ఆయన రాజకీయాలలో ప్రవేశించాడు. 1945 లో లండన్‌లో ప్రవాసంలో వున్న జనరల్ డిగోల్‌కు ఆయన కార్యదర్శిగా నియమింపబడ్డాడు. తర్వాత ఆయన యాత్రిక శాఖ డైరెక్టర్ జనరల్‌గా నియమింపబడ్డాడు. ఆ పిమ్మట ప్రఖ్యాతమైన రోత్‌షిల్డ్ బ్యాంకుకి ఆయన డైరెక్టర్-జనరల్‌గా వ్యవహరించాడు.

1958 లో డిగోల్ అధికారంలోకి వచ్చినప్పుడు ఆయనకు ప్రధాన మంత్రి కావలసి వచ్చాడు. పాంపిడోకంటె విశ్వాసపాత్రుడు, సమర్థుడు ఆయనకు ఎలా లభిస్తాడు? మొదటి నుంచి తనసే సమ్మతున్నవాడాయె!

రేపు జులై 6వ తేదీకి పాంపిడోకు 58వ సంవత్సరం ప్రవేశిస్తుంది.

—టి

ఉస్మానియా ఉత్సవాలు

ముఖ్యమంత్రిచే 2 వేల రూపాయల విరాళం

హైదరాబాద్, జులై 2— ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల నిధికి విరాళాలిచ్చిన వారిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొట్టమొదటివారు.

స్వయంగా ముఖ్యమంత్రి రెండు వేల రూపాయలు నిధిని సమర్పించారు.

ఈ స్వర్ణోత్సవాలసందర్భంలో హిందీ, తెలుగు డిబేటింగు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి అయిదు వేల రూపాయల బహుమతి నివ్వడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్, జులై 2— శ్రీ వి. బి. కె. రావు: అసలు మంత్రులు చెప్పే విషయాలే అర్థం కావడం లేదు. ఏ భాష అయితే నేమి లెండి.

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు: అసలు విషయాలు అర్థం కాని వారికి ఏ భాష అయితేనేమి.

వ్యాయామ కళాశాల విద్యార్థుల సంఘర్షణ

శాసనసభలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— ప్రభుత్వ వ్యాయామ కళాశాల విద్యార్థులలో జరిగిన సంఘర్షణల విషయం తిరిగి నిన్న శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది.

ఈ సంఘర్షణలో ఇద్దరు రెక్టర్లపాత్ర వున్నదని, వారు బదిలీ చేయబడినవారని కాంగ్రెసు సభ్యులు శ్రీ రంగయ్య చెప్పి పేర్కొంటూ మరొక రెక్టరర్‌ను ఎందుకు బదిలీ చేయరేదని ప్రశ్నించారు.

బదిలీ చేయకుండా నిలివేసిన "రెక్టరర్ పట్ల మంత్రిగారికేమైనా అభిమానంవున్నదా" అని ఆయన ప్రశ్నించారు.

దీనికి సమాధానం చెబుతూ "అటువంటి అనుమానం ఈ జన్మలో పుండనక్కర లేదు" అని మంత్రి అన్నారు.

శ్రీ సి. వి. కె. రావుకు సమాధానం చెబుతూ ప్రిన్సిపాల్‌ను మరొక కాలేజికి బదిలీ చేసే అవసరం లేదని, కారణం అటువంటి కాలేజి మరొకటి లేదని మంత్రి అన్నారు.

సస్పెన్షన్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొంటూ ఏ లక్షీకరు అయినా దర్యాప్తుకు అవకాశం కలిగిస్తాడని అనుమానం వచ్చినప్పుడే సస్పెండ్ చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.

జనవాక్యం

టంగుటూరు బస్సుస్టాండులో పోషాధీసు అవస్థలు

టంగుటూరు బస్సుస్టాండు ప్రాంతంలో సుమారు పది వేల మంది పనిచేస్తారు. ఐ.ఎల్.టి.డి. కంపెనీలో సుమారు నాలుగు వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇతర పొగాకు కంపెనీలలో సుమారు అరు వేల మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. ఎరువులు, కలప, సిమెంటు, బందులు, పప్పాలు, కిరాణ, తదితర వ్యాపారాలు, లారీలు, కైలు స్టేషను, సెంట్రల్ ఎక్సైజు ఆఫీసు, పెరిగోడు ఎస్టేటు ఆఫీసులు వున్నాయి.

రోజు వారీ చప్పట్లోలే జనాభా సుమారు లయదేల మంది వుంటారు. టంగుటూరు బస్సుస్టాండు పెద్ద వ్యాపార కేంద్రం.

ప్రస్తుతం టంగుటూరు గ్రామంలో సబ్ పోస్టాఫీసు, బ్రాంచి పోస్టాఫీసు దాదాపు ఒకే చోట వున్నాయి. అవి రెండు ఒకే చోట తంతమం అవసరం. పైగా, వ్యాపారం లేని చోట ఒకటే ఎక్కువ. రెండవది విడుపుమాత్రంగా వున్నది.

రెండు పోస్టాఫీసులు వ్యాపార కేంద్రమైన టంగుటూరు బస్సుస్టాండుకు నాలుగు ఫర్లాంగుల దూరంలో వున్నాయి.

ప్రజా సౌకర్యార్థం సబ్ పోస్టాఫీసును కాని, బ్రాంచి పోస్టాఫీసును కాని, గ్రామం నుంచి బస్సుస్టాండు మార్చడం చాల అవసరం. లేదా పాతలాగా బ్రాంచి ఆఫీసును బస్సుస్టాండు దగ్గర నెలకొల్పడం ముఖ్యం.

డాక్టరు దొంగేని వెంకటస్వామి,
టంగుటూరు, ఒంగోలు తాలూకా,
గుంటూరు జిల్లా.

రెండు వేల ఎకరాల భూదానం చేసినవారికి పది ఎకరాల బంజరు

ప్రభుత్వం మంజూరు చేసినట్టు స్వతంత్రపార్టీ సభ్యుని ఆరోపణ

హైదరాబాద్, జులై 2— భూదానానికి 2000 ఎకరాల భూమిని ఇచ్చిన పాడి గ్రామస్థునికి నిజమేదగా ప్రభుత్వం పది ఎకరాల బంజరు భూమిని మంజూరు చేసింది.

ఈ విషయం నేను అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ కె. మునిస్వామి చెప్పగా విన్నాను.

అయన ఫొటోను (నేను గోపాలరెడ్డి) పత్రికలలో ప్రచురించారని భూదానం చేసేందుకు విశేష ప్రచారం యిచ్చారని శ్రీ మునిస్వామి తెలిపారు.

ఈ విషయం పరిశీలించమని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు హామీనిచ్చారు.

భీమవరంలో పశువుల ఆసుపత్రి భవనానికి నిధులు

జిల్లా సంక్షేమ సంఘంద్వారా కలెక్టరు సహాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జులై 2— ఇక్కడి పశువుల ఆసుపత్రికి, పశుసంతానాభివృద్ధి కీలక కేంద్రానికి భవనంచేయడమే స్థానిక ప్రముఖులు రమిడీగా ఏర్పడి శ్రీ చిగురుపాటి వెంకటరామరాజుగారి కార్యదర్శిగా ఎన్నుకుని భీమవరం జంక్షన్ స్టేషన్ సమీపాన స్థలాన్ని ప్రభుత్వంవారిచ్చి గ్రాంటు పొంది, భవన నిర్మాణం ప్రారంభించారు.

అయితే, భవనంలేని కారణాన జిల్లా కలెక్టరు అభ్యర్థించగా శ్రీ కె. సుబ్రహ్మణ్యం భవన నిర్మాణాన్ని స్వయంగా పరిశీలించి, పనిని పూర్తిచేయడానికి కావలసిన సుమారు పదిహేను రూపాయలను పశ్చిమ గోదావరి జిల్లా సంక్షేమ నిధి నుంచి ఇవ్వడానికి వాగ్దానం చేసి, కమిటీ సమావేశంలో పది వేల రూపాయలు మంజూరుచేస్త

అణ్వాయుధోత్పత్తి తగ్గింపుపై అమెరికా, రష్యాలచర్చలు

'అద్యాతన భావి'లో ప్రారంభం కాగలవని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై మాస్కో, వాషింగ్టన్, లండన్‌లలో సంతకాలు

వాషింగ్టన్, జులై 1—

అణ్వస్త్రాల ఉత్పత్తిపై పరిమితి విధించే విషయమై "అతి త్వరలో" చర్చలు ప్రారంభించడానికి అమెరికా, సోవియెట్ యూనియన్‌లు అంగీకరించినట్టు ప్రెసిడెంట్ జాన్సన్ నేడు ప్రకటించారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేయడానికి 50 దేశాలకు పైగా రాయబారులు వైట్‌హౌస్‌కు వచ్చినప్పుడు ఆయన ఈ ప్రకటన చేశారు.

ఖండాంతర రాకెట్లు, రాకెట్ విధ్వంసక రాకెట్ల విషయంలో పరిమితి విధించడంపై చర్చలు అంతసులభసాధ్యం కావని, అయినా పరస్పర నష్టదాయక వ్యయంతో వ్యవహరిస్తే నష్టనివారణలు సాధించవచ్చునని జాన్సన్ చెప్పారు.

ప్రధాని విల్సన్ ప్రకటన

లండన్, జులై 1— అయువాల అణ్వాయుధీకరణకు, విరాయుధీకరణకు అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం అత్యంత ప్రధానమైనదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ ఉద్ఘాటించారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసిన పందర్భంలో ఆయన పై విధంగా అన్నారు.

నిరాయుధీకరణకు సోవియెట్ యూనియన్ పంపిన ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం జాగరూకతతో పరిశీలించగలదని బ్రిటిష్ ఉద్యోగులు వేడిక్కడ చెప్పారు.

ఈ ఒప్పందం మాస్కో, వాషింగ్టన్, లండన్‌లలో సంతకాలు జరగడం "చరిత్రాత్మక సంఘటన" అని ప్రధాని విల్సన్ వర్ణించారు.

సంపూర్ణ, పాక్షిక విరాయుధీకరణకు ఇది దారితీయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కొంటున్ నగరంలో సంఘర్షణలు

శనివారం రాత్రి వందమందికి పైగా మృతి

హాంకాంగ్, జులై 1—గత శనివారం నాడు కాంటన్‌లో జరిగిన పోరాటంలో వందమందికి పైగా మరణించినట్టు మితవాద పత్రిక నేడు తెలియజేసింది.

జూన్ నెల మొదటి 20 రోజులలోను కాంటన్ నగరంలో కొన్ని వేలమంది మరణించినట్టు, వారి మృతదేహాలను నదిలో పారవేసినట్టు స్థానిక పత్రిక ఒక లేఖను ప్రచురించింది.

ప్రజలు హాంకాంగ్, మకావోలకు పారిపోకుండా నిరోధించడానికి ఉత్తర చైనాలోని క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో 20 వేల మంది సైనికులు వున్నారని "ఈవెనింగ్ పోస్టు" పత్రిక వెల్లడించింది.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోని మిగతా నగరాలలో సాయుధ సంఘర్షణలలో మరి కొంతమంది చనిపోయారని "మేగ్‌పావో"లో వెలువడిన ఒక లేఖవల్ల తెలియవచ్చింది.

ముగ్గురు గ్రుడ్డివాళ్ళకు నేత్రదానం

రాజమండ్రి ప్రభుత్వ డాక్టర్ కృషి ఫలితం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జులై 1— ఒక జైలులో సహా ముగ్గురు గ్రుడ్డివాళ్ళకు ఇక్కడ నేత్రదానం జరిగింది. ఈ విషయాన్ని ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. రామయ్యచెట్టి నేడు పత్రికలవారికి తెలియజేశారు.

స్థానిక సెంట్రల్ జైలులో ఉరితీయబడిన నలుగురు వైదీలకు చెందిన మూడు కనుగ్రుడ్లు తీసి పై ముగ్గురు గ్రుడ్డివాళ్ళకు జయప్రదంగా శ్రీ చెట్టి అమర్చారు.

ఈ విధమైన శస్త్రచికిత్స ఈ ప్రాంతాలలో జరగడం ఇదే మొదటి పర్యాయమని తెలుస్తున్నది.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణ నిరోధం

ప్రస్తుత చట్టం సవరణ బిల్లు ప్రతిపాదనకు రాష్ట్ర శాసనసభ అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 2—

ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొన్నవారిని ఖాళీ చేయించడానికి ఉద్దేశించిన బిల్లు ప్రతిపాదనకు సభవారు కమ్యూనిషేషన్‌ల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుకు అనుమతి నిచ్చారు.

ఆనలు చట్టంలో హైకోర్టు సూచించిన లోపాలను తొలగించడంతోపాటు ఇదే సమస్యపై కేంద్ర ప్రభుత్వం చట్టంలోని కొన్ని విబంధనలను కూడా ఇందులో పొందుపరుస్తారు.

ప్రభుత్వ స్థలాలను ఖాళీ చేయించే విషయంలో చట్టపరిత్యా చర్యలను ప్రస్తుతం వున్న చట్టంలోని అయిదవ సెక్షన్ నిర్దిష్టమైన అడ్డు మివ్వలేదని హైకోర్టు పేర్కొన్నది.

బిల్లులో నిర్దేశించిన సూత్రాలనే ఎస్టేట్ ఆఫీసర్ అనుసరించాలని స్పష్టం చేయడానికి వీలుగా ఈ బిల్లును సవరించారు.

చట్టాన్ని అనుసరించి పైకొన్న చర్యపై అప్పీళ్ళు చేయడానికి ఈ బిల్లు వ్యవధిని తగ్గిస్తుంది.

ప్రభుత్వ స్థలాలకు జరిమానా లేదా అద్దె ఇవ్వవలసిన వ్యక్తి చనిపోయినప్పుడు అయన వారసుల నుంచి ఆ బకాయిలను వసూలు చేయడానికి ఈ సవరణ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ లిటిగేషన్ ప్రివెన్షన్ ఆంధ్ర చట్టాన్ని తెలంగాణాకు కూడా వర్తింపచేయడానికి ఉద్దేశించిన బిల్లును ప్రతిపాదించడానికికూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

ఈ బిల్లును న్యాయశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రవేశపెట్టారు.

దుకాణాలలో బాలురు పని చేసే సమస్య

శాసనసభలో శ్రీ ప్రగడ కోటయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— సమాజహితకర ప్రభుత్వమైతే తింటిపెట్టే బాధ్యతను తీసుకొనగలిగితే తప్ప పిల్లవాళ్ళు దుకాణాలలో, వ్యాపార సంస్థలలో ఉద్యోగం చేయకూడదనడానికి వీలులేదని కాంగ్రెసభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య నేడు శాసనసభలో ప్రకటించారు.

దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టం సవరణ బిల్లుపై మాట్లాడుతూ, కుర్రవాళ్ళు పని సంపత్సరాల వయస్సులో ఉద్యోగంలో చేరి పని నేర్చుకుంటేతప్ప వారికి వస్తువులు పేర్లు, వాటిని క్రమపద్ధతిలో పెట్టుకునే పద్ధతి తెలిసిరావడానికి వీడేనిమిడెండ్లు పట్టగలవని అన్నారు.

"తాత్కాలిక ప్రభుత్వం నడపడమే నా విధి"

బీహార్ గవర్నర్ స్పష్టీకరణ

పాట్నా, జులై 1—రాష్ట్రపతి పాలన ఉన్న కొద్ది చూసాలు ఒక రకమైన అనర్థక ప్రభుత్వం నడపడమే తన కర్తవ్యమని బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో నే దీక్షకుడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

నేటి ఉదయం చాలామంది విలేకరులతో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ప్రస్తుత యంత్రాంగంలో పాలన సాగించడానికి తాను ఇష్టపడతానని చెప్పారు.

కొత్త విధానాన్ని దేనినీ తాను ప్రారంభించడంలేదని ఆయన పునరుద్ఘాటించారు. తానసభచే ఆమోదింపబడి లోగిన ప్రభుత్వంచే అనుసరింపబడిన విధానాలనుసరించే తాను పనిచేయవలసి ఉంటుందని కూడా ఆయన చెప్పారు.

పరిస్థితులలో అనుకోని మార్పులు వస్తే మినహా ఏ విధానాన్ని తాను మార్చుచేయనని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"కేంద్రయంత్రపరికరాల సంస్థతో సహకరించాలి"

పారిశ్రామికులకు ప్రొఫెసర్ థాకర్ విజ్ఞప్తి

బెంగుళూరు, జులై 2—కేంద్ర యంత్ర పరికరాల సంస్థతో మరింత ఎక్కువగా సహకరించమని, అనంతలో లభ్యమయ్యే సౌకర్యాలను ఉపయోగించుకోమని కేంద్ర యంత్ర పరికరాల సంస్థ పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. థాకర్ విన్న ప్రభుత్వ రంగంలోని, ప్రైవేటు రంగంలోని పరిశ్రమల వారికి విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ అఖిల భారత యంత్రపరికరాల డిజైన్, పరిశోధన ద్వితీయ మహాసభల ప్రారంభోత్సవం చేస్తూ అయన పై విజ్ఞప్తి చేశారు.

చిన్న పెడిగ్రీ యూనిట్స్ విలీనం అయ్యే సమస్యను గురించి "కొంత ఆలోచన" చేయమని అయన ప్రతినిధులను కోరారు.

ఎగుమతులను ఎక్కువచేయడానికి ధర, నాణ్యం విషయాలపై ఎక్కువ శ్రద్ధచూపించడమే కాకుండా, చిన్న యూనిట్ల ఉత్పత్తి విషయం కూడా పరిశీలించాలని అయన చెప్పారు. అర్థికంగా లాభదాయకంకాని చిన్నయూనిట్స్ పెద్దవాటిలో విలీనంకావడం మంచిది అవునా కాదా అని చూడడానికి ఇది సమయం కాదా అని అయన ప్రశ్నించారు.

యంత్రపరికరాల ధర విషయం ప్రస్తావించి, ధర ఎక్కువకు కారణం ముడిసరుకులు కమరి ఒక అంశం కారణమౌతుందని ప్రశ్నించి, "ఈ విషయంలో మీరు తీవ్ర ఆలోచన చేయాలి" అని కూడా అయన చెప్పారు.

శిక్షణ సమస్య కూడా పరిశీలించాలని అయన చెప్పారు.

హిందూస్తాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్, అధ్యక్షులు అయిన శ్రీ ఎస్. ఎం. పాటిల్ మాట్లాడుతూ, పరిశ్రమలో ఇప్పుడు తగిన స్థిరత్వం ఏర్పడిందని చెప్పారు. పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలను అందుకోడానికి ఇప్పుడు సిద్ధంగా ఉందన్నారు.

డాక్టర్ కె.ఎల్. రావు

భారత్ హెవీఎలెక్ట్రికల్స్ సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖల మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు విన్న రామచంద్రపురంలోని భారీవిద్యుత్ పరికరాల కార్మాగారానికి చెందిన భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని స్విచ్ గేర్ యూనిట్‌ను విన్న సందర్శించారు.

ఆ రెండు యూనిట్ల జనరల్ మేనేజర్ శ్రీ పి. బి. కరియప్ప మంత్రికి స్వాగతం చెప్పి, ఫ్యాక్టరీలోని వివిధ ఉత్పత్తి శాఖలను చూపించారు.

భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్‌లో తయారైన 60 మెగావాట్ల స్టీమ్‌టర్బైన్ మొదలైన వాటిని చూపించారు.

ఈ ఫ్యాక్టరీ సాధించిన "గొప్ప అభివృద్ధి"పట్ల మంత్రి తన సంతృప్తిని ప్రకటించారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి బాధ్యత వహిస్తున్న ఉద్యోగులు ఎలా విశ్వాసం, ఉత్సాహం చూపిస్తున్నారని, "ఇంతవరకు సాధించిన విజయాలను స్థిరపరచుకోవాలి. ఈ ఫ్యాక్టరీ సంపూర్ణ విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని అయన ఫ్యాక్టరీని సందర్శించిన తరువాత చెప్పారు.

ప్రధాని ఇందిరతో శ్రీ నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లీ, జులై 1— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్ పరిస్థితులను గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

చిలకలూరిపేటలో ఆంధ్ర బ్యాంకి శాఖను పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనం ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం. శ్రీయుతులు కె.ఎస్.దత్, కె.ఎల్.ఎన్. ప్రసాద్‌గార్లను చిత్రంలోచూడవచ్చు

సంయుక్త సోషలిస్టు పార్టీలో తీవ్ర విభేదాలు

కేంద్ర నాయకత్వం శిక్షణారాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నదని శ్రీ మురహరి అరోపణ

న్యూఢిల్లీ, జూన్ 1 —

పార్టీ కేంద్ర నాయకత్వాన్ని సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ సభ్యుడు శ్రీ గారే మురహరి తీవ్రంగా విమర్శించారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం. జోషి ప్రాసిన లేఖలో, జైలు నుంచి ఇప్పుడు విడుదల అయిన శ్రీ మురహరి, నిలకడలేని నిర్ణయాలు చేయడం ద్వారా పార్టీలో అక్షణాధారాహిత్యాన్ని పార్టీ నాయకత్వం ప్రోత్సహిస్తున్నదని, పార్టీని అవహాస్యం పాలుచేస్తున్నదని ఆరోపించారు.

బీహార్‌లోను, మధ్యప్రదేశ్‌లోను రాష్ట్ర మంత్రివర్గాలలో పాల్గొనడానికి రాష్ట్రకమిటీలకు అనుమతి ఇస్తూ చేసిన నిర్ణయాలను అయన తన లేఖలో విమర్శించినట్టు తెలుస్తున్నది. ఈ విధంగా నాయకత్వంచేయడం అధికార దాహం కలిగిన పార్టీలోని ఒక వర్గం "వత్తిళ్ళకు" నాయకత్వం లొంగిపోవడమేనని అయన భావించారు.

కేరళలోని బర్కసంఘటన మంత్రి వర్గంలో చేరడానికి లవ్‌హోక్ కమిటీ అనుమతి ఇవ్వడంలో సబబేమేరెసని కూడా అయన భావించారు.

తమ కోర్కెల సాధనవల్ల భారలూపనిలో అంతరాయం చేయడం పట్ల నాయకత్వం "నిర్లక్ష్య" వైఖరి ప్రదర్శించినందుకు కూడా అయన విమర్శించారు. ఆ అంతరాయం సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే అరువేల మంది అరెస్టు అయ్యారు.

నాయకులు అందోళనలో పాల్గొనలేదని, కచేరి మాత్రం"యాత్రికులు"గానే వచ్చారని ఆ లేఖలో ఆరోపించారు.

కొంతకాలంగా ఎస్. ఎస్. పి. నాయకత్వంలో ఉన్న భేదాభిప్రాయాలు శ్రీ మురహరి లేఖలో వెలుగులోకి వచ్చాయి.

హరిద్వార్ జాతీయ కమిటీ సమావేశం జరిగినప్పుడే, ఆ సమావేశాన్ని బాయదా వేయమని ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నరేన్ యాదవ్, శ్రీ రాజనారాయణ్‌లు కోరారు.

అనేకరాష్ట్రాలలో అంతరాయం విధులపట్ల దానికి నాయకత్వం కారణమని శ్రీ యాదవ్ ఆరోపించారు.

బీహార్‌లో మధ్యంతరం ఎన్నికలు

సాధ్యమైనంత త్వరలో జరపాలని కేంద్ర హోం శాఖ సూచన

న్యూఢిల్లీ, జులై 1—బీహార్‌లో సాధ్యమైనంత త్వరలో మధ్యంతరం ఎన్నికలు జరపవలసిందిగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కోరింది.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినప్పటికంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పై విధంగా కోరింది.

ఓటర్ల జాబితాలను సవరించడానికి చర్యలు సైకొనవలసిందిగా రాష్ట్ర ఎన్నికల ప్రధానోద్యోగిని ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ఈవరకే కోరారు.

శ్రీ వర్మలో త్వరలో పాట్నా వచ్చి ఎన్నికల వాదాల విషయమై రాష్ట్ర గవర్నర్‌లోను, రాజకీయ నాయకులలోను చర్చలు జరపగలరని అనుకుంటున్నారు.

కేరళలోని 80 శాతం రైతులను ఉపక్రమ ప్రదేశాలలో సహకార రంగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం అంగీకరించినట్టు త్రివేంద్రం వార్త.

ఆహార మండలాల కొనసాగింపు

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

చండీఘర్, జులై 1 — రాష్ట్రంలో ప్రస్తుతం వున్న ఆహార మండలాలు కొనసాగగలవని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి జగ్‌జీవన్‌రామ్ విన్న చెప్పారు.

ఇక్కడకు 25 మైళ్ళ దూరంలోని రూపార్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఆహారమండలాలవల్ల రైతులకు తమ ఉత్పత్తులకు మంచి ధరలు గిట్టుబాటు అవుతున్నదని అయన అన్నారు. ఆహార మండలాలను రద్దుచేస్తే ఆహారధాన్యాల ధరలు పడిపోగలవని అయన చెప్పారు.

ఎరువుల ధరలను తగ్గించే సమస్య లేదని అయన అన్నారు. ప్రస్తుత రేట్ల ప్రకారం ఎరువులను సరఫరా చేయడంవల్ల కేంద్ర ప్రభుత్వానికి 37 కోట్ల రూపాయల చేరుకు నష్టం వస్తున్నదని ఆహార మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడవ కమ్యూనిస్టు పార్టీ అవతరణ

నాగిరెడ్డి కన్వీనర్‌గా 'కమ్యూనిస్టు విప్లవకారుల' సమన్వయ సంఘం ఏర్పాటు

విజయవాడ, జులై 1—

ఆంధ్రలోని తెలుగుబాటు మార్క్సిస్టులు రెండు రోజులపాటు ఇక్కడ జరిపిన చర్చల అనంతరం శ్రీ టి. నాగిరెడ్డి కన్వీనర్‌గా "కమ్యూనిస్టు విప్లవకారుల" సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు.

దేశంలో ఇతర రాష్ట్రాలలోని తెలుగుబాటు వర్గాలతో సంబంధాలు పెట్టుకునే అధికారం ఈ సమన్వయ కమిటీకి ఇవ్వడమే సబ్బు తెలుస్తున్నది.

రెండు మాసాల తరువాత ఆంధ్ర పిల్లకాలు రాష్ట్ర సమస్య జరుపుతారు. అప్పటికి గ్రామస్థాయి నుంచి జిల్లా కమిటీల వరకు పార్టీ పునర్వ్యవస్థీకరణం పూర్తి చేస్తారు.

తెలుగుబాటుదారుల అధికార తీర్మానాన్ని లేపు విడుదల చేస్తారు.

ఎర్ర జెండాని తమ జెండాగాతంచడానికి వీరు నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

సమావేశం "గొప్పగా విజయవంతం" అని, తమలాంటి అంతరాలను మించి ఉందని శ్రీ నాగిరెడ్డి చెప్పారు. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలవంటి కొన్నిచోటల్లాలు "వాటిలో సంబంధాలు పెట్టుకోవడంలో పొరపాటైనందున" గతంలో అందు పడుబుతున్నామని, కాని అవి కూడా తమను బలపరుస్తున్నాయని అయన చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ హైదరాబ్యూరోకు వ్యతిరేకంగా తెలుగుబాటు చేయనవని తాము ఇచ్చిన పిలుపును అందరూ ప్రోత్సాహం అందించిందని, రాష్ట్రంలోని సామాన్య సభ్యుల నుంచి మార్క్సిస్టు నాయకత్వం ఎక్కువగా ఒంటరి అయిపోతున్నదని చెప్పారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడు, నల్లగొండ జిల్లా కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ బొద్దా నరసయ్య ఇక్కడ సమావేశానికి రాలేనని పంపిన వార్తలను శ్రీ నాగిరెడ్డి ఖండించారు. "రెండు రోజులపాటు జరిగిన చర్చలలో అయన చురుకుగా పాల్గొన్నా"రని కూడా అయన చెప్పారు.

"మార్క్సిస్టులమని చెప్పుకునేవారిలో పిట్టాన్ని కలిగించడానికి అటువంటి అవకాశాన్ని ఎత్తుగడలు వారికి లోబ్దవవని" అయన అన్నారు.

అఖిల భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటును గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, అందుకు మరికొంత కాలం పడుతుందని అయన తెలియజేశారు. ముందున్న పెద్ద బాధ్యతలను నిర్వహించడానికిగాను ప్రజలను, కమ్యూనిస్టు కార్యకర్తలను విప్లవకర కార్యాచరణ కార్యక్రమంపై విద్యావంతులను చేయవలసివుందని అయన చెప్పారు.

"సాయుధ విప్లవం ఒకరి పిలుపుపైనో, పాల్గొనకం ద్వారా అది వస్తుంది" అని అయన చెప్పారు.

బీహార్, పంజాబ్‌లలో రాజకీయ పరిణామాలు

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ప్రధానంగా చర్చించగలరు

న్యూఢిల్లీ, జులై 1—

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు బుధవారం సమావేశమైనప్పుడు బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో రాజకీయ పరిణామాలు, పార్టీ వ్యవహారాలను గురించి ప్రధానంగా చర్చించగలదని అనుకుంటున్నారు.

కొత్తగా ఎన్నికైన కేంద్ర ఎన్నికల సంఘం రేపు సమావేశమై పశ్చిమ బెంగాల్ మధ్యంతరం ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించగలదని అనుకుంటున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ 280 స్థానాలకు అభ్యర్థుల పేర్లను సిఫారసు చేసింది.

కేంద్ర ఎన్నికల సంఘం అవసరమైతే బుధవారం ఉదయం కూడా సమావేశమై ఆ అభ్యర్థుల జాబితా పరిశీలనను పూర్తి చేయవచ్చు.

మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో అనిశ్చిత పరిస్థితిపట్ల ఉత్సవంకాగల పరిణామాల విషయంలో పార్టీ అనుసరించవలసిన వైఖరిని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించవచ్చు.

బీహార్ సి. పి. సి. అధ్యక్షుని ఎన్నికల విషయంలోకల విభేదాలను తొలగించడానికి పార్లమెంటరీ బోర్డు యత్నిస్తుంది.

బీహార్‌లో బోర్డు మాసాలలో మధ్యంతరం ఎన్నికలు జరగనున్న దృష్ట్యా రాష్ట్ర పాలిక విభేదాలను తొలగించడం అవసరమని పార్లమెంటరీ బోర్డు భావిస్తున్నది.

అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వుండే విధంగా బీహార్ పి. సి. సి. అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలని ఢిల్లీలో కొంతమంది బీహార్ పి. సి. సి. నాయకులు సూచిస్తున్నారు.

హరియానాలో బలే బీహార్‌లో కూడా మధ్యంతరం ఎన్నికలలో వృద్ధ కాంగ్రెసువాదులు పాల్గొనరాదని ఒక మాజీమంత్రితో సహా యువ నాయకులు కొంతమంది సూచిస్తున్నారు.

మధ్యప్రదేశ్ వ్యవహారాలు

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు నుంచి విడిపోయినవారు తిరిగి కాంగ్రెసులో చేరగలరన్న విషయాన్ని దృష్టిలో పుంజుకొని మధ్యప్రదేశ్ వ్యవహారాలను గురించి చర్చిస్తారు.

హరియానాలో బలే పార్టీ నుంచి విడిపోయినవారితో సంబంధాలు పెట్టుకొనరాదన్న విధానాన్ని ఇక్కడ పాటించకపోవచ్చు.

పంజాబ్ సమస్య

పంజాబ్‌లో గిల్ ప్రభుత్వాన్ని బలపరచడాన్ని కొంతమంది కాంగ్రెసు నాయకులు ప్రతిఘటిస్తున్నదృష్ట్యా దాన్ని బలపరచాలా, వద్దా? అన్న విషయాన్ని గురించి వారు చర్చిస్తారు.

అఖిల భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటును గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, అందుకు మరికొంత కాలం పడుతుందని అయన తెలియజేశారు. ముందున్న పెద్ద బాధ్యతలను నిర్వహించడానికిగాను ప్రజలను, కమ్యూనిస్టు కార్యకర్తలను విప్లవకర కార్యాచరణ కార్యక్రమంపై విద్యావంతులను చేయవలసివుందని అయన చెప్పారు.

"సాయుధ విప్లవం ఒకరి పిలుపుపైనో, పాల్గొనకం ద్వారా అది వస్తుంది" అని అయన చెప్పారు.

హర్యానా మంత్రివర్గ పతనానికి చర్యలు

తనప్రయత్నం సఫలంకాగలదని శ్రీ రావు బీరేంద్రసింగ్ ఆశ

హిస్సార్, జులై 2— హర్యానాలో కాంగ్రెసు మంత్రివర్గాన్ని పడగొట్టడానికి సాధ్యమైనన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్పీకర్ ఎన్నిక సమయంలో తాను చేస్తున్న ఈ ప్రయత్నంలో విజయం లభించగలదని భావిస్తున్నట్టు హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ అన్నారు.

ఆయన హర్యానాలోని ఒక గ్రామంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ మంత్రివర్గ నిర్మాణంలో ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ వహించిన పద్ధతి, ఢిల్లీలో ప్రధాన స్వీకారం జరిపించడం రాజ్యాంగ విరుద్ధమని, ఇవి కోర్టుకు తీసుకు రాతగినవని శ్రీ సింగ్ అన్నారు.

ప్రొక్యూర్‌మెంట్ ధరలను మరరాగా ఇవ్వడానికి నిర్ణయించిన కాంగ్రెసు ప్రభుత్వాన్ని నిరసిస్తూ రాష్ట్రమంతటా అందోళన ప్రారంభించవలసినదని రైతులను అయన ఉద్బోధించారు.

పంజాబ్ వ్యవహారాలు

అధిష్ఠానవర్గానికి కాంగ్రెసు శాసనసభ్యుల ప్రతినిధి వర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 2— పంజాబ్ కాంగ్రెసు పక్షం ప్రతినిధివర్గం శ్రీ ప్రబోధ చంద్ర, శ్రీ హన్స్‌రాజ్ శర్మ నాయకత్వాన నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను, శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్నారు.

పంజాబ్‌లో గిల్ మంత్రివర్గానికి కాంగ్రెసు లోపాలు విషయంలో కాంగ్రెసు అధిష్ఠాన వర్గం తొందరపాటువర్తన కైకొనరాదని వారు విజ్ఞప్తి చేశారు.

హర్యానాలో పరిస్థితికి పంజాబ్‌లోని పరిస్థితికి వ్యత్యాసం వున్నదని వారు వివరించారు.

పంజాబ్‌లో మధ్యంతరఎన్నికలు కాంగ్రెసుకు అనుకూలంగా వుండక పోవచ్చుననే అభిప్రాయాన్ని వారు తెలిపారు.

శ్రీ రాజేవాలను కాంగ్రెసుపార్టి నాయకత్వం నుంచి తొలగించడానికి వారు కాంగ్రెసు అధ్యక్షుని అనుమతిని కోరారు.

భారతీయ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

బుడాపెస్టులోక

బుడాపెస్టు, జులై 2—లోకసభ స్పీకర్ డాక్టర్ ఎన్. సంజీవరెడ్డి నాయకత్వాన భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం హంగరీలో నాలుగురోజులపాటు అధికార పర్యటన నిమిత్తం విన్న ఇక్కడకు వచ్చారు.

ఇరుదేశాలమధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడమే తమ సద్భావ పర్యటన లక్ష్యమని ప్రతినిధివర్గం నాయకుడు డాక్టర్ సంజీవరెడ్డి విన్న విమానాశ్రయంలో తెలిపారు.

సోవియట్ యూనియన్‌లో 15 రోజులపాటు పర్యటించనవిదవ, భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం మాస్కోనుంచి విమానంలో ఇక్కడకు చేరుకున్నారు.

ఐక్యరాజ్య సమితిపై గోష్ఠి

న్యూఢిల్లీ, జులై 2— ఐక్యరాజ్య సంస్థను గురించి బోధించేందుకు వచ్చి రోజులపాటు జరిగే ఆఫ్రో—ఆసియన్ గోష్ఠి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో భాగంలో ఇక్కడ జరుగుతుందని ఐక్యరాజ్య సమితి ఇండియన్ ఫెడరేషన్ అధ్యక్షురాలు శ్రీమతి సావిత్రి నిగమ్ తెలియజేశారు. ఈ గోష్ఠి ఐక్యరాజ్యసమితి ప్రపంచ సమస్యా, ఇండియన్ ఫెడరేషన్ అధ్యక్షుల ఆధ్వర్యాన జరుగుతుంది.

చేనేత పరిశ్రమ సమస్యలు

రాష్ట్ర మంత్రికి శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2 — కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖలో తక్షణం పరిష్కరించవలసిన చేనేత పరిశ్రమ సమస్యలను రాష్ట్ర మంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో శాసన సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ప్రగడ కోటయ్య వివరించారు.

ఆ విజ్ఞప్తి పత్రంలో ఈ క్రింది సమస్యలను ఉటంకించారు:

"చేనేత వస్త్రాల ఎగుమతికి సగటు సుంకంగను ఇతర విదేశ ప్రోత్సాహానికి ఒక పథకంరూపొందించాలి. ఆ ప్రోత్సాహాలలో భాగం ఎగుమతి వస్త్రాల ఉత్పత్తి దారులకు, ఎగుమతిదారులకు 50-50 ప్రాతిపదికగా ఉండాలి. దిగుమతి ప్రత్తిపై భారత ప్రత్తి మిల్లుల సమాఖ్య వసూలుచేసే క్రీడుయంలో కొంతభాగాన్ని చేనేత పరిశ్రమకు కేటాయించాలి. దిగుమతి అయిన ప్రత్తి నుంచి తయారు చేసిన నూలును ఉపయోగించే ప్రాంతపరిధిలపై ఆ కేటాయింపు ఉండాలి.

రంగు చీరలను, మిల్లులు, పవర్‌లూమ్స్ ఉత్పత్తి చేయడాన్ని అరికడుతూ 1966 సంవత్సరంలో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ చేసిన తీర్మానాన్ని సమర్థవంతంగా అమలుజరపడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఆ రకాల ఉత్పత్తిని ప్రత్యేకంగా చేనేత పరిశ్రమకు కేటాయిస్తూ ఆదేశాలు తీర్మానించాలి. చేనేత పరిశ్రమ ప్రమాణాలను ప్రత్యేకంగా చేనేత కార్మికుల సహకార సంఘాల కోసం నిర్మించిన సహకార నూలు మిల్లులు ఉత్పత్తి చేసే నూలుపై ఎక్సైజు సుంకాన్ని రద్దు చేయాలి. మిల్లులు ఉపయోగించే నూలుపై ఎక్సైజు సుంకం, అమ్మకం పన్ను మినహాయించినందున ఆ విధంగా చేయాలి.

"రాష్ట్రంలోని సహకార నూలు మిల్లులలో నిల్వ వున్న నూలును కొనుక్కొనడానికి వీల

దుకాణాల చట్టం సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

-అన్నిషాపులకు ప్రతి సోమవారం సెలవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్. జులై 2—

రాష్ట్ర అసెంబ్లీ నేడు ఆమోదించిన దుకాణాలు, ఇతర సంస్థల చట్టం సవరణ బిల్లులోని ఒక నిబంధన ప్రకారం అన్ని దుకాణాలను ప్రతి సోమవారంనాడు మూసివేయవలసి వుంటుంది. అంతే కాకుండా ఆ దుకాణాలలో పనిచేసే వ్యక్తులకు ఆ రోజున సెలవు లభిస్తుంది.

ఈ సవరణ బిల్లును నిన్న ప్రభుత్వం ప్రవేశపెట్టగా, అసెంబ్లీలో అనేక పక్షంగా చర్చించడం జరిగింది. నేడు ఈ బిల్లును ఆమోదించడం జరిగింది.

సోమవారం సెలవుదిన మైనప్పటికీ, ఈ బిల్లులో సమర్పించిన మరొక క్లాజు ప్రకారం, ఈసెలవు నిబంధనను పాటించకుండా ఒక షాపుకుగాని, లేదా ఒకతరగతికి చెందిన షాపులకుగాని మినహాయింపు నిచ్చే అధికారం ప్రభుత్వానికి లభిస్తుంది. అయితే అట్టిషాపులను వారంలో ఏదో ఒక రోజున (ప్రభుత్వం నిర్ణయించే రోజున) మూసివేయవలసి వుంటుంది.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు జనసంబంధ క్రామిక మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ సమాధానమిస్తూ, ఈ చట్టంలోని నిబంధన అనేది అచ్చితంగా అమలు చేయడంలేదని కొందరు సభ్యులు చేసిన విమర్శలో ఏకీభవించారు. తగినంత సిబ్బంది లేకపోవడమే ఇందుకు కారణమని, ఆర్థిక పరిస్థితి మెరుగు పడగానే సిబ్బందిని ప్రభుత్వం హెచ్చించ గలదని అయన తెలియజేశారు.

ఈ బిల్లులోని మరొక నిబంధన ప్రకారం, ఒక షాపుకు గాని లేదా ఒక తరగతికి చెందిన షాపులకు గాని మూడూ సెలవుదినంనాడోపాటు, వారంలో ఒక పూటను సెలవుగా ప్రభుత్వం ప్రకటన చేయవచ్చు.

ఈ బిల్లును సభలో చర్చిస్తున్న కాలంలో పంతి వివిధప్రతిపక్ష నాయకులపక్షమున్నా. సెలవుదినం నిర్ణయానికి సంబంధించి వారి అభిప్రాయాన్ని నేకరించారు. తరువాత ఈ బిల్లును ఎట్టి అభ్యంతరం ఏర్పడలేదు.

తొలుత నుమారు 12 మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు.

చట్టంలోని నిబంధనలను బచ్చిలంగా అమలుచేయాలని శ్రీ వావిలాల కోరారు. తమ ప్రయోజనాలకు, శ్రేయస్సుకు భంగం వాటిల్లినప్పటికి తమ యజమానిపై ఫిర్యాదు చేయడానికి భయపడే దుకాణాల ఉద్యోగులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొనాలని ప్రభుత్వానికి శ్రీ వావిలాల విజ్ఞప్తి చేశారు.

జనసంఘం సభ్యుడు శ్రీ ఎ. మాధవరావు మాట్లాడుతూ, పట్టణాలను మండలాలుగా ప్రభుత్వం విభజించి, ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క రోజు సెలవు దినం ప్రకటించాలని కోరారు.

శ్రీయుతులు బాకానిఅహమ్మద్ (మజ్లిస్), పూల సుబ్బయ్య (మితవాద కమ్యూ) మాలె వెంకట నారాయణ (కాంగ్రెసు) ఈశ్వరి బాయి, (రిపబ్లికన్), ప్రగడ కోటయ్య, ఎం. పట్టాభిరాం ప్రభృతులు కూడా ప్రసంగించారు.

కొత్త విప్లవ కమ్యూనిస్టు పార్టీ

శ్రీ టి. నాగిరెడ్డి వివరణ

విజయవాడ, జులై 2— నిజానా రివిజనిస్టుల పంథాకు, మార్క్సిస్టు పార్టీ కేంద్ర నాయకత్వం అనుసరిస్తున్న విచ్ఛిన్నకర, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం జరపవలసిందిగా పార్టీ సభ్యులకు, ఇటీవల మార్క్సిస్టు పార్టీ నుంచి బహిష్కరింపబడిన నలుగురు ప్రముఖ సభ్యులు, వారి అనుయాయులు విజ్ఞప్తి చేశారు.

పార్టీ నుంచి బహిష్కరింప బడిన ఈ నలుగురు నాయకులు, వారి అనుయాయులు గత మూడు రోజులుగా ఇక్కడ సమావేశమౌతున్నారు.

మావోభావ్యంచెప్పినవిధంగామార్క్సిజం లెనినిజం సిద్ధాంతాలప్రాతిపదికపై "విప్లవ కమ్యూనిస్టుపార్టీ"ని స్థాపించవలసిన పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు చేయవలసిందిగా వారుకోరారు.

"కొత్త విప్లవ కమ్యూనిస్టుపార్టీ" ఏర్పాటుకు సంబంధించిన తమ భావికార్యక్రమాన్ని శాసన సభ్యులు, సమావేశం కన్వీనర్ శ్రీనాగిరెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో వివరించారు. ప్రజలకు విప్లవానికి పైన కేంద్రమైనదన్న విషయాన్ని గుర్తించవలసిన నిరాకరించినందుకు మార్క్సిస్టు పార్టీ కేంద్ర నాయకత్వాన్ని శ్రీ నాగిరెడ్డి నిందించారు.

చైనాలో వర్గ పోరాటం

ఇంకా తీవ్రంగా జరగాలని మూడు చైనీస్ పత్రికల సంపాదకీయం

హాంగ్‌కాంగ్, జులై 2— మావో ప్రారంభించిన సాంస్కృతిక విప్లవం విజయవంతమైనట్టు చైనాలోని మూడు ప్రముఖ పత్రికలు నిన్న వ్రాశాయి.

కృషెన్, తదితర ప్రతినిధులు గనుబూట్జా అభివృద్ధి నిరోధక శక్తులు చైనాలో పెట్టుబడిదారీ విధానాలను పునః ప్రతిష్ఠించే విధానంలో పూర్తిగా విజయమైనయని పెకింగ్ నుంచి వెలువడిన "పీపుల్స్ డైలీ", "లిబరేషన్ ఆర్మీ డైలీ", "రెడ్ ఫ్లాగ్" అనే మూడు పత్రికలు కలసి చైనా కమ్యూనిస్టుపార్టి 47వ వార్షికోత్సవ సందర్భంగా వ్రాసిన సంపాదకీయంలో పేర్కొన్నాయి.

ఈ "నిర్ణయాత్మకమైన విజయం" మాత్రం ఇంకా కొనసాగడానికి విపరీతమైన వర్గ పోరాటం జరగాలని ప్రజల నుద్దేశించి ఆ సంపాదకీయం ఉద్బోధించింది.

"ఈ శ్రామిక సాంస్కృతిక విప్లవం రాజకీయ విప్లవం. బూర్జువా వర్గాన్ని నిరోధించడానికి కార్మిక వర్గం ప్రారంభించింది. ఎన్నెన్నో భయంకర వర్గపోరాటాలలో పార్లొంటూ విజయాన్ని సాధించాల్సివుంటుంది" అని ఆ సంపాదకీయంలో వున్నట్టు చైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

తూర్పు మధ్య ఫ్రాన్సులోని అంబర్స్ నగరంలో జులై 1వ తేదీన ఒక రైలు పట్టాలు తప్పి బోల్తాపడగా అయిదుగురు మరణించారు. 30 మంది గాయపడ్డారు.

వారం వారం
ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రికనే
చదవండి

వర్గీకృత ప్రకటన

గురుకులము

జయ భారతీ విద్యా నికేతన్—మంగళగిరి

1 వ తరగతి నుండి మెట్రిక్ వరకు — సంస్కృత 2 తరగతులు. ప్రభుత్వ ప్రణాళిక — వృత్తి శిక్షణతులచే బోధన. హాస్టలు వసతి గలదు. సీట్లు పరిమితం. త్వరపడండి



విజయవాడలో ప్రకాశం విగ్రహం సమీపంలో సిటీ బస్సు ఒక టైర్లు బండిని ఢీకొన్న దృశ్యం

గ్రామ దానాలను చట్ట బద్ధంచేసే సమస్య

—అసెంబ్లీలో శ్రీ వి.వి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 2—

గ్రామదానాన్ను చట్టబద్ధం చేయ సంకల్పించినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు నేడు శాసనసభలో ప్రకటించారు.

డాక్టర్ టి. బి. ఎస్. చలపతిరావు చేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఇంతవరకు 840 గ్రామాలు గ్రామదానం క్రింద స్వీకరించబడినాయని, 3,040 ఎకరాల మాగాణి భూములతో సహా 74931 ఎకరాలను 1965 మార్చి వరకు తెలంగాణా ప్రాంతంలో వినోబాభావేకు భూదానం క్రింద దత్తంచేయబడిందని శ్రీ రాజు తెలియజేశారు.

గ్రామదానం క్రింద ఇవ్వబడిన భూములను ఇంతవరకు భూస్వాములే సాగుబడి చేస్తున్నారని, భూదానం క్రింద ఇచ్చిన భూముల యజమానులు ఇంత వరకు దూజ మాన్యాన్ని వదలుకున్నట్టు ప్రభుత్వానికి తెలియజేయలేదని, తత్ఫలితంగా గ్రామదాన భూములలో కొన్నింటిపై ప్రత్యేక సంఘాల అజమాయిషీవుందని, పాలనవరకు సహకార సంఘాలే యాజమాన్యం వహిస్తున్నట్టు అయన వివరించారు.

గ్రామదాన నిబంధనల క్రింద యాభై శాతం భూమిని దానంగా ఇవ్వాలని మంత్రి శ్రీరాజు పేర్కొన్నారు.

ఇరవై జిల్లాలలో గ్రామదానోద్యమం క్రింద దత్తం చేయబడిన భూముల వివరాలు అయన తెలియజేశారు.

డెమొక్రాటిక్ ఫ్రంట్ ప్రతినిధి శ్రీ బి. రత్నసభాపతి, తన గ్రామాన్ని గ్రామదానం క్రింద ఇచ్చివేసినట్టు తనకు తెలియనందున జరిగిందని ఆరోపించారు.

గ్రామ దానాలో కొన్ని లోటుపాట్లు వున్నాయని శ్రీ వి. వి. రాజు కడప జిల్లాను చదివారు.

కడపజిల్లాలో 562 గ్రామాలున్నాయని. అయితే ఇందులో సహా మూడు మే గ్రామాలున్నట్టు, మొత్తం అంతటిని గ్రామదానం క్రింద స్వీకరించినట్టు ప్రకటించబడిందని మంత్రి శ్రీ వి. వి. రాజు ఉపన్యసించారు.

శ్రీ ఆర్. మహానంద ప్రశ్నకు సమాధానం చెబుతూ, సాగుబడి రాబడులను కలపకం పూర్తి అయిన తరువాత ప్రాజెక్టు ప్రాంతాలలోని బంజరు భూములు కేటాయింపుపై నిషేధం ఒక సంవత్సరం లోపుగా ఎత్తివేయవచ్చని అయన చెప్పారు.

రాష్ట్రమంతటా బంజరు భూముల కేటాయింపు పనులను వేగవంతం చేయడానికి గాను అదనపు సిబ్బంది నియామకం ఆర్థిక భారమైనదని దృష్ట్యా సాధ్యంకాదని, కనుక ఈ పనిని ఉప్పు సిబ్బందిలోనే చేయడం జరుగుతున్నదని అయన వివరించారు.

విజయవాడలో, గుంటూరుకు డైరెక్ట్ డయలింగ్ సౌకర్యం

పోస్టుమాస్టర్ జనరల్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— గుంటూరు, విజయవాడల మధ్య టెలిఫోన్ డయలింగ్ సౌకర్యం ప్రవేశపెట్టడానికి తీవ్ర కృషి జరుగుతున్నట్టు పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ డి. ఎస్. రాజవందాని వెల్లడించారు.

కొత్తగా పునర్వ్యవస్థీకరించబడిన తంతి తపాలా శాఖ ప్రాంతీయ సలహాసంఘం సమావేశానికి మున్న అధ్యక్షత వహిస్తూ శ్రీ రాజవందాని పై విధంగా అన్నారు.

ఆంధ్రలో పోస్టల్ సౌకర్యాలను అభివృద్ధి చేయడం జరిగిందని, జిల్లా కమ్యూనికేషన్ రంగంలో తీవ్ర పురోగతిని సాధించడం జరుగుతున్నదని అయన వివరించారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో టెలిఫోన్ ఎక్స్ఛేంజీలను ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలోకంటే మన రాష్ట్రంలోనే టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు అధికంగా వున్నాయని అయన అన్నారు.

విజయవాడలో రోడ్డు ప్రమాదాలు

సిటీబస్సు ఢీకొన్న భలితంగా ఎట్టు బండి బోల్తా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 2— శ్రీ ప్రకాశం విగ్రహంవద్ద నేటి ఉదయం 11.30 గంటల సమయంలో నాలుగవ నెంబరు సిటీ బస్సు లదే దారిని పోతున్న ఒక ఒంటెద్దు బండిని దెనుకనుంచి ఢీ కొన్నది.

బండి బోల్తాపడగా ఎడ్లకు కొమ్ము విరిగి, గాయాలకు లోనయింది. బండి అసాదు ప్రాణాలు రక్షించుకున్నాడు.

మనుషులో సిటీబస్సు అమితవేగంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అక్కడ వారు తెలియజేశారు.

పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు బహిరంగంగా పాటించకపోవడం అక్కడ జరిగిన సిటీ బస్సులు, లారీలు, మిన్నార్లా వేగ గమనాన్ని మాత్రం అరికట్టలేకపోతున్నాయి.

పీలూరు, బందరు రోడ్లపై తరచు ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. ఇటీవల బెంజి సర్కిల్‌వద్ద లారీ కైకిలిని గ్రద్దకొట్టడం—ఒక స్కూలు విద్యార్థి మరణించడం జరిగినవి.

మరి, నదిదాటు మైళ్ళ వేగంతో దూసుకు వాహనాలు పట్టణంలో తిరిగేట్టు అధికారులు శ్రద్ధ వహిస్తే ప్రమాదాల సంఖ్య తగ్గగల దని అంటున్నారు.

అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ సభ్యునికి స్పీకర్ సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— అసెంబ్లీ సమావేశం ముగిసిన తరువాత కోర్టుకు హాజరు కాగలనని తెలుపుతూ కోర్టుకు లేఖ వ్రాయడంలేదని సత్యమేనని మాజీస్పీకరే బెయిల్ ఇవ్వడానికి నిరాకరించి వారంటు జారీ చేయడమే స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ముదుస్వామికి స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి నేడు సలహానిచ్చారు.

ఈ సభ్యునిపై బెయిల్ ఇవ్వబడినలేని వారంటు జారీచేయబడినట్టు తెలుపుతూ మేజిస్ట్రేటు నుంచి తనకు సమాచారం అందినట్టు లాయర్ స్పీకర్ సభకు తెలియజేశారు.

ఒక క్రిమినల్ కేసులో సాక్షిగా, సదనంలు అందినప్పటికీ కోర్టుకు హాజరు కాకపోవడంవల్ల ఈ వారంటును సభ్యునిపై జారీచేయడం జరిగింది.

శాసనసభ కార్యక్రమంలో పాల్గొనవలసి వచ్చిన దృష్ట్యా కోర్టుకు హాజరు కావాలక పోయినట్టు సభ్యుడు వివరించిన పక్షంలో వారంటును మేజిస్ట్రేటు తక్షణ ఉపసంహరించుకొనగలరని తాను భావిస్తున్నాను స్పీకర్ పేర్కొన్నారు.

"అసెంబ్లీ అవరణలో ఏ సభ్యుని అరెస్టు చేయడానికి లేదుదురంభ"నని, అయితే సభ వెలుపల అ అరెస్టు జరిగితే తానేమీ చేయ లేనని స్పీకర్ అన్నారు.

అసెంబ్లీ అవరణలో రాజకీయేతర పక్ష సభ్యుని అరెస్టు విషయం చేయవలసిన స్పీకర్ చర్చించారు.

రాష్ట్రపతి రష్యా సందర్శన

జులై మొదటి పక్షంలో

హ్యూస్టన్, జులై 2— రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ జులై మొదటి పక్షంలో సోవియట్ యూనియన్‌లో అధికార పర్యటన జరపగలరని వున్న ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ రష్యా పర్యటన కాలంలో రష్యా ప్రభుత్వం అతిథిగా వుంటారు.

సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ గత జనవరిలో ఇండియా సందర్శించినప్పుడు, సోవియట్ యూనియన్ సందర్శించవలసిందిగా రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను ఆహ్వానించడం జరిగింది.

(1 వ పేజీ తరువాయి)

రెండు నెలల క్రితం తమ రాజీనామాలను సమర్పించడం జరిగింది. అయితే అప్పటి పరిస్థితి రాజీనామాను మన్నించలేదు. నాయక్ సింగ్ అమోదించలేదు.

అనిశ్చితంగా మారిన రాజకీయ పరిస్థితి

సంయుక్త విధాయక్‌దళాలు తమ మద్దతును ఉపసంహరించుకొనాలని ప్రజాసోషలిస్టు పార్టీ ఇదివరకే నిర్ణయించడం జరిగిగింది.

తొలుత కాంగ్రెసు నుంచి వైదొలగి సంయుక్త విధాయక్‌దళాలో చేరిన సభ్యులు, తిరిగి కాంగ్రెసులో చేరాలని యత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇదే నిజమైతే రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి మరింత గందరగోళంగా తయారు కాగలదు.

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసుకు పోటీగా ఫ్రంట్ స్థానం

అయిదుగురోన్ మంత్రులు రాజీనామా

లక్నో, జులై 2— రాబోవు సభ్యుల తర ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడానికి కాంగ్రెసేతర పక్షాలన్నీ ఒక ఫ్రంట్‌గా ఏర్పడవలసిన ప్రయత్నం అయిదుగురోన్ మంత్రుల రాజీనామాకు దారి తీసింది. ధరలపై జనసంఘ్, ధరలపై భారతీయ లోక్ దళ్ ఆందోళనలు చేపట్టడానికి సిద్ధమయినవి.

ఈ ధరలు తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సరిపోవని ఆందోళన కారులు అంటున్నారు.

ఉత్తర ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ చంద్రభాను గుప్తా, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు ప్రభుత్వానికి రాజీనామా సమర్పించారు.

మరి అయిదుగురు మంత్రులు రాజీనామా చేయవలసి వస్తుందని అంటున్నారు.

వైద్య కళాశాలలలో హరిజన విద్యార్థులు

నాలుగు లక్షల రూపాయల మేరకు స్కాలర్‌షిప్పులిస్తున్నట్టు మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 2—

1967-68 వ సంవత్సరంలో రాష్ట్రంలో వున్న అరు ప్రభుత్వ వైద్య కళాశాలలు, రెండు ప్రయివేటు కాలేజీలలోగల 8043 విద్యార్థులలో 579 మంది హరిజనులున్నారని, గత సంవత్సరంలో 7495 విద్యార్థులలో 602 మంది వున్నట్టు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో తెలియజేశారు.

శ్రీ పోతుల గుర్నయ్య వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి శ్రీ నరసింహారావు వివరాలను తెలియజేశారు.

రెండు సంవత్సరాలలో హరిజన విద్యార్థులకు వీరికి నాలుగు లక్షల రూపాయల స్కాలర్‌షిప్పులు ఇచ్చినట్టు అయన పేర్కొన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రభుత్వ ఆస్పత్రులలోని ఆపరేషన్ థియేటర్లకు ఎయిర్ కండిషనింగ్ వసతులు చేకూరుచడంవల్ల ప్రతిసంవత్సరం దేనివిశాలంలో అదనపారాలు అపరేషన్లుఅవుతున్నట్టుఆరోగ్య మంత్రి ఒప్పుకున్నారు.

దయలవారీగా అపరేషన్ థియేటర్లను ఎయిర్ కండిషన్ చేయడానికి ప్రతిపాదించబడింది.

శ్రీ సి. వి. కె. రావు వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రయివేట్ వైద్య కళాశాలలో నిర్బంధంగా విరాళాలుసేకరించే పద్ధతికి కనీసం సంవత్సరం వరకైనా స్వస్తి చెప్పడం సాధ్యంకాదని, కారణం చేతనే కళాశాలను చేపట్టడానికి ఆర్థిక స్థోమత ప్రభుత్వానికి లేకపోవడమని అయన వివరించారు.

విజయవాడలో దొంగతనాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 2— విజయవాడ పాత బస్టాండ్‌లో పోలీస్ స్టేషన్‌కు ఏభై గజాల దూరంలో గత అదివారంనాడు మూడు తాళాలతో ఒక కొట్టును తెరచి కొంత సగదును అయిదువందల రూపాయల విలువైన పెట్టుడు దొంగిలించిన వైనం నేడు ఇక్కడ తెలియ వచ్చింది.

విజయవాడ చెన్ అండ్ సైకిల్ స్టోర్సులో ఈ దొంగతనం జరిగినది. శని వారం రాత్రి షాపుకు తాళాలు వేసివెళ్ళినట్టు, సోమవారం ఉదయం తాళాలు తెరచి కొట్టులో పనికి వెళ్ళగా ఇనుప బీరువా బ్రద్దలు కొట్టి క్యాష్ బాక్సులో వున్న 250 రూపాయల నగదు బీరువాలో వున్న సుమారు అయిదు వందల రూపాయల విలువైన రాంబాన్ పెట్టుడు దొంగిలించబడ్డాయని యజమాని తెలియ చేశారు.

చుట్టుగబోర్లున్న సైకిలు సామానులు మాత్రం దొంగలు ఎత్తుకుపోలేదని, వాటిని మీటబ్రద్దలుకొట్టేంతటసారసంగామాత్రం ప్రయోగించడం జరిగిందని అయన తెలియ చేశారు.

1952 సంవత్సరంలోనూ ఇదేవిధంగా జరిగినదని అన్నారు.

మూడుతాళాలో కొట్లలోకి ప్రవేశించే దొంగలుమాత్ర పట్టణంలో తిరుగుతున్నట్టు భావింపబడుతున్నది.

ఒకవేళ పట్టణం శ్రీకాకుళం ఇనప్పెట్టు కొట్టు దర్వాజ్జు జేస్తున్నారు.

అయిదు మధ్య అమెరికన్ రిపబ్లిక్కుల ప్రెసిడెంట్లతో చర్చలు జరిపే నిమిత్తం ప్రెసిడెంట్ జాన్సన్ జులై 6 వ తేదీన వాషింగ్టన్ చేరతారు.

వచ్చే ఏడాది ఇండియాచే 33 కోట్ల డాలర్ల విలువ మేరకు ఎరువుల దిగుమతి

—నవ్లయి శాఖ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, జులై 2—

ఇండియా 1968-69వ సంవత్సర కాలంలో 33 కోట్ల డాలర్ల విలువమేర ఎరువులను దిగుమతి చేసుకొనుచున్నది.

ఎరువుల కొనుగోలు నిమిత్తం అయిన ఖర్చు, రవాణాలో పర్యటించవచ్చిన మిగుటు సభ్యుల ప్రశ్నలకు సమాధానం నాయకుడు, నవ్లయి శాఖ కార్యదర్శి శ్రీ కె. రామ్ నేడిచ్చిన వివరణలవారికో హాజరుతూ, 1.47 లక్షల టన్నుల యూరియా, 1.98 లక్షలటన్నుల అమోనియం సల్ఫేట్ కొనుగోలుకు పెండర్లను ప్రతినిధివర్గం పరిశీలించినదని. వీటిని అగస్టు, సెప్టెంబర్ నెలలో సరఫరా చేయవలసివుంటుందని తెలియచేశారు.

ప్రస్తుతం ధరలు చాలా అదుపులోనే వున్నవని అయన చెప్పారు. ఈ ధరలు తరువాత నవ్లయిలను మరింతగా తగ్గించవస్సిన లాభభావాన్ని అయన వ్యక్తంచేశారు.

ప్రతినిధి వర్గం "ఉత్తమ కృషి" పద్ధతి నుంచి వైదొలగి హరిత విప్లవ కృషి పద్ధతి ఎంచుకోవడం ఇంతకు ముందు సంవత్సరం ఆగస్టులో ప్రారంభించిన నవ్లయి శాఖ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు ప్రశంసించారు.

మూడు సంవత్సరాల క్రితం రెండు కోట్ల డాలర్ల మేరకు ఎరువుల దిగుమతి చేసుకొనగా, గత సంవత్సరం మూడున్నర కోట్ల డాలర్ల మేరకు దిగుమతి చేసుకొన్నట్టు శ్రీ రామ్ వివరించారు.

దేశంలోని రైతులు ఎక్కువగా రసాయన పనులను వినియోగిస్తున్నారని, అధిక దిగుబడినిచ్చే పంగాలను అధికంగా మనుషులు వాడుతున్నారని ధరితంగా దేశంలో ఎరువుల వినియోగం విపరీతంగా హెచ్చినవనని అయన తెలియజేశారు.

దేశంలో చాలా పరిమితంగా మాత్రమే యూరియా లభ్యమౌతున్న దృష్ట్యా. పెద్ద ఎత్తున యూరియా దిగుమతి దేశ ప్రయోజనకరి అని అయన చెప్పారు.

విజయవాడలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం

ప్రకాశం బజార్ వద్ద నెలకొల్పుటకు భగత్‌సింగ్ సేవాదళం నిర్ణయం

విజయవాడ, జులై 2— విజయవాడలో ప్రముఖసేవా సంస్థ అయిన భగత్‌సింగ్ సేవా దళాన్ని ఇటీవలనే రిజిస్టరు చేయించి మూడవ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ మూలల రాజారావు.
ఉపాధ్యక్షులు: శ్రీ ఎం.ప్రాణ్‌సింగ్, దావాల రాజు, ప్రధాన కార్యదర్శులు: శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీ కూరపాటి పిచ్చిరాజు.
సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. ఎ. దాస్, కోశాధికారి: శ్రీ రోటి దుర్గారావు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు దళవాయి సుబ్బరామయ్య: బేహరా సత్యనారాయణ, రోటి రామకృష్ణారావు.చాపగుంట్ల సత్యనారాయణ.

అమరజీవి పొట్టి శ్రీరాములు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ప్రకాశం బజార్ వద్ద అయన వర్ధంతి సమయంలో నెలకొల్పుటకు నిర్ణయించారు.

అర్చకుల సమస్యలు

పరిష్కారానికి విజయవాడలో రాష్ట్ర సంఘానికి మంత్రి శ్రీ రామలింగరాజు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 2—ఆంధ్ర రాష్ట్రంలో అదివైదిక సంఘం కార్యవర్గ శ్రీరుద్రవాక సుబ్బారావు, కోశాధికారి శ్రీ పి. సూర్యనారాయణ మొన్న ఇక్కడ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజుతో అర్చక సమస్యలతో హామీ పత్రాన్ని పత్రాన్ని సమర్పించి సంప్రతించారు.

శైవాగమ పరిషత్తులకు అధికారం అర్చకులకు రాజీలు, కడప, కర్నూలు జిల్లాలలో అర్చకుల సర్వేను, తొలగించిన హిందూ దేవాలయ నిధులను విడుదల చేయడం మొదలయిన విషయాలను, చేదాగాను పాఠశాలలకు అనుమతి గురించి మంత్రి ఆలోచించి. అర్చకులు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తే వాటిని వెంటనే పరిష్కరించగలమని హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

కార్యవర్గ సమావేశం

అంతకుముందు రోజున ఆంధ్ర రాష్ట్రంలు అదివైదిక సంఘం కార్య నిర్వాహక వర్గం సమావేశం ప్రెసిడెంటు శ్రీ రుద్రహాళ విశ్వేశ్వర శర్మ అధ్యక్షతన పోలవరం యిస్కూలులో జరిగినది.

ఆగమ విద్యావిధానానికి అనుబంధ సంస్థ అయిన శ్రీరంగం విద్యా పండిత పరీక్షలు త్వరగా పనిచేయవలసిన పిలుపు రోజుగా, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పూజ్యం వీరభద్ర శర్మను కొనసాగించారు.

యేడిన సిద్ధాంతికి విజయవాడలో సన్మానం

విజయవాడ, జులై 2— గత నెల 29వ తేదీన, యేడిన సిద్ధాంతి ప్రాసిన "గౌరీపూజా విధానం" గ్రంథావిష్కరణ సందర్భంగా అయనకు ఇక్కడ సన్మానం జరిగినది.

శ్రీ ఘంటసాల పాలేశ్వరావు, శ్రీ చిర్రి అప్పారావు, శ్రీ రామకృష్ణారావు నగరు, పత్రాలు, పట్టుపట్టలతో అయనను సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధర్మాదాయ శాఖమంత్రి శ్రీ కొండపల్లి వాసుదేవరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు.

శ్రీ మల్లాయిల్లేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహక శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. సర్వశ్రీ మాదేటి రామమోహనరావు, పద్మశ్రీ శ్రీరామమూర్తి, పిన్నా బుచ్చన్నపాత్రుడు, సర్వా గోపాలకృష్ణయ్య, ఆ. సుబ్బారెడ్డి శ్రీ సిద్ధాంతి పాండిత ప్రతిభలను శ్లాఘిస్తూ ఉపన్యసించారు.

శ్రీ బసవదుర్గాలను చెబ్రాసు డిప్టీ టిపి అధికారి శ్రీ డి. సంగగోపాలరెడ్డి వందన సమర్పణ చేశారు.

విజయవాడలో హైస్కూలుకు కొత్త పాలకవర్గం ఎన్నిక

విజయవాడ, జులై 2—ఇక్కడి శివాలయం వీధి శ్రీయుతుల్లేశ్వర యండూరి రామలింగేశ్వరరావు హైస్కూలు పాలకవర్గం సర్వసభ్యుడుగా శ్రీపచ్చిపులుసు వెంకట సుబ్బారావు అధ్యక్షతన మొన్న జరిగినది. ఈ కింది వారిని మూడవ గౌరవోపాధ్యాయుడుగా, కార్యనిర్వాహకవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు:

శ్రీ యండూరి రామలింగేశ్వరరావు. ప్రెసిడెంటు. శ్రీ గొళ్ళ పానకాలరావు, శ్రీ కనిగిర్ల సుబ్బారావు వైస్-ప్రెసిడెంట్లు, శ్రీ పచ్చిగోళ్ళ వెంకట్రావు సెక్రటరీ, కరస్పాండెంటు. శ్రీ వాటికొండ వెంకటపుల్లారావు: అసిస్టెంట్ సెక్రటరీ.

మరి 21 మంది కార్యవర్గం సభ్యులను ఎన్నుకొన్నారు.

తెలంగాణా ఉపాధ్యాయులు

జులై 12 వ జిల్లాలలో కలెక్టరేట్ల ముందు 'ధరణా' జరుపుతారు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 2— రిక్రూటింగ్ పెంబరు వ్యతిరేకంగా తాము జరుపుతున్న పోరాటంలో భాగంగా జులై 12 వ తేదీన అన్ని జిల్లా కేంద్ర కార్యాలయాలలో కలెక్టరేట్లముందు, హైదరాబాదులో సెక్రటేరియట్‌ముందు "ధరణా" జరపాలని తెలంగాణా ఉపాధ్యాయులు నిర్ణయించారు.

తెలంగాణా ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడ జరిగినప్పుడు ఈ తీర్మానం జరిగింది. జూన్ 17 వ తేదీన రిక్రూటింగ్ పెంబరు వ్యతిరేక దినోత్సవం జరిపినప్పటికీ ప్రాథమికోపాధ్యాయులపట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న సానుభూతి రహితమైన వైఖరిపట్ల తీవ్ర ఆందోళన ప్రకటించారు. రాష్ట్రంలో రిక్రూటింగ్ చేయబడిన ఉపాధ్యాయులందరిని తిరిగి పనిలోకి తీసుకొనకపోతే తమ ఆందోళనను విస్తృతం చేయాలని కూడా వీరు నిర్ణయించారు.

జులై 12 వ తేదీన తెలంగాణాలోని 30 వేల మంది ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్కూళ్ళకు హాజరవుతారు. సాయంత్రం ఊరేగింపులను, సమావేశాలను వారు హాజరవుతారు. రిక్రూటింగ్ చేయబడిన ఉపాధ్యాయులు అసిసులు ముందు పని గంటలలో "ధరణా" జరుపుతారు.

విజయవాడలో రోటరీ క్లబ్బు నూతన కార్యవర్గం

విజయవాడ, జులై 2—వ్యవసాయ అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, సాంఘిక సంక్షే

కొల్లేటి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

మండవల్లి సమితిలో జిల్లా కలెక్టరు సూచన

మచిలీపట్నం. జులై 2—

కొల్లేటి లంక గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి గల అవకాశాల గురించి మొన్న ఇక్కడ కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ జిల్లా అధికారులతో చర్చించారు.

కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్, జిల్లాపరిషత్తు చెయిర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, అగ్రికల్చరల్ డిప్యూటి డైరెక్టరు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, జిల్లా ఇతర అధికారులు పులపట్రు, ఇంగిలిపాకలంక, నందిగామ లంక, పెనమాకలంక మొదలైన కొల్లేటి ప్రాంతపు వెనుకబడిన గ్రామాలలో పర్యటించారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బొప్పన జోగేశ్వరరావు, గుడివాడ డెప్యూటి కలెక్టరు శ్రీ ఎం. నారాయణ, జిల్లాపరిషత్తు స్థాయీ సంఘం సభ్యులు శ్రీ అబ్బూరి వీరరాఘవయ్య, శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు, సమితి సభ్యులు వీరివెంట వున్నారు.

ఈ సందర్భంగా తక్కెళ్ళపాడు, నుచ్చుమిల్లి పంచాయతీల సర్పంచులు నీటి పారుదల, మురుగు నీటి పనులు, రహదారి సమస్యలను దొడ్డవారి దృష్టికి తీసుకొనివచ్చారు.

ఉనికిలి నుంచి పెనమాకలంక వరకు గ్రావెల్‌రోడ్డును నిర్మించడానికి ఫిషరీస్ సెస్సును ఉపయోగించడం గురించి కలెక్టరు అధికారులతో చర్చించారు.

సమితి కార్యాలయంలో జరిగిన జిల్లా డెవలప్‌మెంటు బోర్డు సమావేశంలో సర్పంచులు, గ్రామీణులు హాజరయి తమ సమస్యలను దొడ్డవారి దృష్టికి తీసుకొనివచ్చారు.

పంచాయతీ సమితి సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ బొప్పన జోగేశ్వరరావు అధ్యక్షత వహించారు. 1967—68 పరిపాలనా నివేదికను ఆమోదించారు.

"రక్షా ప్రదర్శిని"

గుంటూరు, జులై 2—"రక్షా ప్రదర్శిని" ప్రత్యేక రైలు నాలుగునుంచి ఆరవ తేదీ వరకు ఒంగోలు, ఏలూరునుంచి తొమ్మిదవ తేదీవరకు తెనాలి, 11నుంచి15వ తేదీ వరకు విజయవాడ రైలు స్టేషన్‌లో వుంటుంది.

ప్రతిరోజు సాయంత్రం మూడు నుంచి 8-30 గంటల వరకు ప్రజలు దీనిని సందర్శింపవచ్చు.

ఈ సందర్భంగా కేంద్ర క్షేత్ర ప్రచార విభాగంవారు చలన చిత్రాలను ప్రదర్శిస్తారు.

ఈప్రత్యేక రైలు 17 నుంచి 20వ తేదీ వరకు రాజమండ్రి, 21 నుంచి 23 వ తేదీ వరకు కాకినాడలో వుంటుంది.

కలిదిండికి విద్యుచ్ఛక్తి

కైకలూరు, జులై 2—ఇటీవల కలిదిండిలో కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ విద్యుద్దీపాలను ప్రారంభోత్సవం కావించారు. కృష్ణాజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఆర్.సి.ఎస్. హాస్పిటల్‌లో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం కావించారు.

కలిదిండి పంచాయతీ సర్పంచ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

జర్మన్ వైద్య విద్యార్థి దంపతులు

గుంటూరు రాక

గుంటూరు, జులై 2— భారతదేశ పర్యటన సందర్భంగా ఇక్కడకు వచ్చిన జర్మన్ వైద్య విద్యార్థి దంపతులు శ్రీ స్కాట్‌రాక్, శ్రీమతి స్కాట్‌రాక్ గౌరవార్థం స్థానిక ఇంటర్నేషనల్ క్లబ్బు వారు మొన్న రెడ్‌క్రాస్ హాలులో సభను ఏర్పాటు కావించారు. క్లబ్బు కార్యదర్శి శ్రీ డి. మోహనరావు వారిని పరిచయం చేశారు.

అభినందన సభకు క్లబ్బు చైర్మన్ శ్రీ జి. పుల్లారావు అధ్యక్షత వహించారు.

భారతదేశం గురించి తమకు గల అభిప్రాయం ఇక్కడికువచ్చి ప్రత్యక్షంగా చూచిన తరువాత మారినదని, తమ దేశం వెళ్ళిన తరువాత ఈ మార్పును అక్కడ తెలియజేయగలనని శ్రీ స్కాట్‌రాక్ అభిభాషించారు.

శ్రీమతి స్కాట్‌రాక్ మాట్లాడుతూ, జర్మనీలో స్త్రీలు అనేక వృత్తులలో కలరని, కాని రాజకీయాలలో మాత్రం ప్రవేశం చాలా తక్కువని అన్నారు.

క్లబ్బు డైరెక్టరు శ్రీ త్రిపురపల్లి అమ్మయ్యగుప్త వందన సమర్పణం కావించారు.

స్థానిక ఇంటర్నేషనల్ క్లబ్బు, మాక్సు ముల్లర్ భవన్, జర్మన్ భాషా విద్యార్థుల సంయుక్తంగా, మ్యూనిస్టర్ యూనివర్శిటీ వైద్య విద్యార్థులు, స్టూడెంట్సు యూనియన్ ప్రెసిడెంట్లు అయిన శ్రీ స్కాట్‌రాక్, శ్రీమతి స్కాట్‌రాక్‌కు సన్మాన సభను ఏర్పాటుచేశారు. తమ దేశపు స్టూడెంట్సు యూనియన్ల గురించి వారు ఉపన్యసించారు. డాక్టరు పి. దక్షిణామూర్తి వందన సమర్పణం కావించారు.

కార్మిక సంఘాల ప్రభావం

ప్రభుత్వం మీద వుండవలెనని బందరు సభలో శ్రీ రాజ్ బహదూర్ గౌడ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జులై 2—సామాన్య మానవుని సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ విధానాల మీద కార్మిక సంఘాల ప్రభావం ఉండవలెనని ఆంధ్రప్రదేశ్ వైద్యసిబ్బంది సంఘం అధ్యక్షులు శ్రీ రాజ్ బహదూర్ గౌడ్ మొన్న ఇక్కడ అన్నారు.

కుల, మత, భాషాది విభేదాలను కార్మిక సంఘాలలోకి జొప్పించరాదని ఆయన కార్మికులను కోరారు.

రాజకీయ పలుకుబడి గల రైతులకు సహకార బ్యాంకులు తోడ్పడుతున్నాయని, పేద రైతులకు, కార్మికులకు బ్యాంకులవల్ల ఉపయోగం లేకుండా పోతున్నదని ఆయన విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్యఉద్యోగుల సంఘం బందరు శాఖ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో డాక్టరు రాజ్‌బహదూర్ గౌడ్ ప్రసంగించారు.

సభకు డాక్టరు కప్పా వెంకటామశాస్త్రి అధ్యక్షత వహించారు.

వైద్య ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి ప్రసంగిస్తూ, ఆసుపత్రిలోని రోగులకు ఆహారం ఖర్చు తగ్గించిన తీరును విమర్శించారు.

శ్రీ జి. వి. వి. సుబ్బరాయశాస్త్రి కూడా సభలో ప్రసంగించిన పిదప శ్రీ గోవాడ వినీక్షణరావు వందనసమర్పణం కావించారు.

కాళహస్తి ప్రాంతంలో కాపుసారా పట్టివేత

62 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, జులై 2— ప్రొహిబిషన్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. జి. కోటేశ్వరరావు, సిబ్బందితో స్టేషన్ ఇలాకాలోగల అనేక గ్రామాలలో గతనెలలో దాడిసల్పి, కాపుసారా కాస్తున్న నలుగురిని, కాపుసారా పుంచుకున్న నేరంకింద 49 మందిని, సారా త్రాగినందుకు తొమ్మిదుగురిని, మొత్తం 62 మందిని అరెస్టుచేసి స్థానిక జి. ఎస్. పి. ఎం. కోర్టులో కేసుదాఖలుచేశారు.

స్థానిక సెకండుక్లాసు మేజిస్ట్రేటు విచారించి, ఒక్కొక్కరికి ఆరు వారాలు కఠిన శిక్ష, ఇద్దరికి మూడు వారాల కఠినశిక్ష విధించారు.

జరిమానాల రూపంలో రు. 1,400 లను వసూలుచేశారు.



హైదరాబాదులో ఇటీవల హరిజన సభ్యుల సభలో కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి ఎస్. మూర్తి, ఎం. ఎల్. ఏ. శ్రీ వి. సి. కేశవరావు ప్రభృతులు

పల్లెలు-బస్తీలు

నరసరావుపేట : స్థానిక ప్రభుత్వ ఉద్యోగుల సమావేశంలో నరసరావుపేట లేబరు ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. గోపాలకృష్ణమూర్తిని ఆయన బదిలీ సందర్భంగా మొన్న సన్మానించారు. శ్రీయుతులు పి. వి. ఆంజనేయులు, కె. పి. ఆర్. ప్రభాకర్, ఎస్. ప్రసాదరావు, టి. ఆర్. ఎస్. శర్మ, రామకృష్ణరావు, కోటేశ్వరరావు. సంఘానికి శ్రీ గోపాలకృష్ణమూర్తి చేసిన సేవలను కీర్తించారు. ఆయన స్థానే వచ్చిన శ్రీ రామకృష్ణమూర్తికి వారు స్వాగతం పలికారు. శ్రీ కె. భాగయ్య సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ టి. ఆర్. ఎస్. శర్మ వందన సమర్పణం చేశారు.

కోరుకొండ : ఇటీవల రంపచోడవరం రేంజి ఆఫీసరు శ్రీ సీతారాజు భాస్కర రామయ్య ఏలేశ్వరం రేంజికి బదిలీ అయిన సందర్భంగా చోడవరం రేంజి ఫారెస్టు సబార్డినేట్సు, ఫారెస్టు కంట్రాక్టర్లు కలసి ఆయన గౌరవార్థం డాక్టరు వి. రత్నాకరరావు అధ్యక్షతన చోడవరంలోని ఫారెస్టు బంగాళా ఆవరణంలో విందోలు సభ కావించారు. సభను సూచికొండ ఫ్రెయినింగు రేంజరు శ్రీ శంకరయ్య ప్రారంభించారు. శ్రీ కె. ఎన్. రావు కంట్రాక్టర్ల తరపున, ఫారెస్టరు శ్రీ గంగారావు సిబ్బంది తరపున సన్మానపత్రాలను సమర్పించారు. కొత్త రేంజరు శ్రీ గడ్డెయ్యకు స్వాగతం పలికారు. శ్రీ శ్రీపాద వేంకట సోమయాజులు శ్రీ భాస్కర రామయ్య గుణసంపత్తిని పొగిడారు.

కొల్లూరు: ఇక్కడి పార్వతి కోఆపరేటివ్ బ్యాంకికి ఇటీవల ఈ కిందివారిని పాలకవర్గానికి ఎన్నుకొన్నారు: శ్రీ యుతులు నైషధం పూర్ణచంద్రరావు అధ్యక్షులు, భాగవతుల జనార్దనమూర్తి, గుమ్మడి వీరయ్య, జనస్వామి హనుమంతరావు, సరా వరందా మయ్య, చింతలపాటి వెంకట బలపతిరావు, గుమ్మడి వెంకట్రామయ్య—డైరెక్టర్లు.

ప్రైవేటు బ్యాంకుల పట్ల ప్రభుత్వం విధానాలు

బందరు లయన్స్ క్లబ్బులో శ్రీ రంగనాథశాయి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జులై 2—స్థానిక లయన్స్ క్లబ్బు సభ్యుల సమావేశం లయన్స్ హాలులో వైస్-ప్రెసిడెంటు శ్రీ పల్లాటి సూరిశెట్టి అధ్యక్షతన మొన్న జరిగినది. ముఖ్య అతిథిగా ఆంధ్ర బ్యాంకి డైరెక్టరు, ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ ఎం. రంగనాథశాయి హాజరయారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోషల్ కంట్రోల్ అనే విధానాన్ని ప్రయివేటు రంగంలోని బ్యాంకుల మీద దుర్వినియోగం జరిగినదని, ప్రభుత్వ పరంలో వున్న స్టేట్ బ్యాంకి నిర్వహణ అసంతృప్తికరంగా వున్నదని ఆయన విమర్శించారు.

ప్రయివేటు బ్యాంకికిలో వున్న డిపాజిట్లు సానా పెరుగుతూ వస్తున్నాయని, 1960లో 1885 కోట్లుకాగా 1968 సంవత్సరాని 3891 కోట్లకు పెరిగినదని శ్రీ రంగనాథశాయి చెప్పారు.

వ్యవసాయానికి, పరిశ్రమలకు ఇచ్చే అప్పులు 1961లో 1317 కోట్లు కాగా, 1968లో 3087 కోట్లకు పెరిగినదని ఆయన అన్నారు.

ప్రణాళికలలో నిర్ణయించిన మేరకు పత్రికల నుంచి పరిశ్రమలకు ఇచ్చిన అప్పులు నిష్పత్తి 1951లో 33.6 శాతం కాగా, 1966లో 64.3 శాతం వరకు పెరిగినదని, ఈ అంతరాలవల్ల దేశం ఆర్థికబలంలో వున్నదని, ప్రయివేటు రంగంలోని బ్యాంకులు డిపాజిట్లుదారుల నుంచి ధనం సేకరించి సద్వినియోగపరచలేని ఆర్థికాభివృద్ధి పొందాయని శ్రీ రంగనాథశాయి వివరించారు.

శ్రీ రంగనాథశాయిని డాక్టరు దారిశెట్టి సుబ్బారావు పరిచయంచేశారు. కార్యదర్శి శ్రీ సి. సూర్యనారాయణరావు వందన సమర్పణం కావించారు.

నందిగామ ప్రాంతంలో భారీవర్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాధువాపురం, జులై 2— కృష్ణా జిల్లా నందిగామ ప్రాంతంలో మొన్నసాయంత్రం అరున్నర గంటలకు ప్రారంభమై సుమారు మూడు గంటలపాటు భారీవర్షం కురిసింది, నిన్న కూడా వర్షం బాగానేవున్నది.

వర్షదుర్దినపు ప్రవేశించిన 20 రోజుల పిదప పడిన ఈ భారీవర్షంలో వ్యవసాయపు పనులను ఇపుడు జుమ్మారంగా కొనసాగిస్తున్నారు.

విజయవాడలో గీతా సంస్కృత తరగతులు

విజయవాడ, జులై 2—ఇక్కడి గీతా సంస్కృత విశ్వవిద్యాలయం యాజమాన్యం, స్థానిక శ్రీ దుర్గా విద్యా నికేతన్‌లో కేంద్ర జల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టరు కె.ఎల్. రావు మొన్న సంస్కృత తరగతులను ప్రారంభోత్సవం జరిపారు.

నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.వి.ఎల్. నరసింహం స్వాగత వచనం సమర్పించారు.

శ్రీ ఎన్.వి. యజ్ఞప్రసాద్ గీతా పారాయణం కావించారు. శ్రీ డి.వి.ఎస్.వి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

విజయవాడలో జూదరులకు శిక్షలు

విజయవాడ, జులై 2 — విజయవాడ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ కె. వి. కోటేశ్వరరావు నిన్న ఏడుగురు జూదగాళ్లకు పదకొండువందల రూపాయలు జరిమానా విధించారు.

పట్టణ లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. బుర్లి రాజు, శ్రీ రాజమోహన్ రావుల సహాయంతో విజయవాడ పట్టణ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ డి. వి. నరసింహమూర్తి పర్యవేక్షణ క్రింద స్థానిక లాడ్జిపై దాడి చేసి ఈ నిందితులను పట్టుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు విధించిన హౌసింగ్ లాన్సికి మద్రాసులో సహకార మంత్రి శ్రీ ఎస్. మాధవన్ ప్రారంభోత్సవం చేశారు.

ఆకాశవాణి

గురువారం, జులై 4

శక 1890 జ్యేష్ఠ 30

విజయవాడ

ఉ॥ 6-00 వందేమాతరం-సుప్రభాతం. 6-10 భక్తిరంజని. 6-40 అంగ్లములో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 పొలం పనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశిక్షణ, 7-30 నాదస్వరం, 8-00 అంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వాద్యస్వరం, 1-30 అంగ్లంలో వార్తలు. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 అంగ్లంలోవార్తలు, 6-05ప్రాంతీయ వార్తలు. 6-15 బాలవిహార్, 6-30 చిత్రతరంగిణి-ఫిల్మిసంగీతం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 వంటకీపులు, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 గానసుధ, 9-00 అంగ్లంలోవార్తలు. 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 అంగ్లంలో వార్తలు, 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

ఉ॥ 6-30 వందేమాతరం-మంగళధ్వని, 6-40 అంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30గానసుధ, 7-45 వాద్యసంగీతం, 7-55 సూక్తిముక్తావళి, 8-00 అంగ్లంలో వార్తలు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 పి. పూర్ణచంద్రరావు: గాత్రం, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 అంగ్లంలోవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-25 ముఖ్యప్రకటనలు - విరామ సంగీతం, 6-30 గ్రామలక్ష్మి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 పురాణ కాలక్షేపం, 7-45 రాగం - తానం - పల్లవి 8-30 పరిచయపత్రం, 8-45 లలితసంగీతం, 9-00 అంగ్లంలో వార్తలు. 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 అంగ్లంలో వార్తలు, 10-40 వాతావరణసూచన జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

2-00 శాస్త్రీయసంగీతం, 2-10 ఉర్దూలో వార్తలు, 2-50సుగంధసంగీతం, 7-30అప్కీ పసంద్, 8-00 ప్రసంగం, 8-15 శాస్త్రీయ సంగీతం, 8-30 రేడియో న్యూస్ రీల్, 9-00 చిత్రపట్సే, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

ఉ॥ 6-00 వందేమాతరం-మంగళధ్వని, 6-30 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన, 6-40 అంగ్లంలో వార్తలు, 7-00 వాద్యసంగీతం, 7-30 వయోలిన్, 8-45 గీతమంజరి, 9-15 గాత్రం, 9-45 ప్రసంగం, 10-30 మధురగీతం, 10-55 అంగ్లంలో వార్తలు, 12-00చిత్రగానం, 12-30గాత్రం, 1-00 గాత్రం, 1-30 వాద్యగోష్ఠి, 1-45 చిత్రగానం, సా॥ 5-30 కార్మికుల కార్యక్రమం, 6-00 విరామసంగీతం. 6-15 కార్యక్రమ వివరణ, వాణిజ్యవార్తలు, ప్రత్యేక ప్రకటనలు, 6-30 రూపకం, 6-45 చిత్రగానం, 7-30 వ్యవసాయదారులకు. 8-00 గాత్రం, 9-00 అంగ్లంలో వార్తలు, 11-00 జనగణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

ఉ॥ 6-57 వందేమాతరం-మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 7-30 మద్రాసు ఎ వలె, 8-00 అంగ్లంలో వార్తలు, మ॥ 1-30 అంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 అంగ్లంలో వార్తలు, 6-30 మహిళా మండలి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 అంజలి, 7-30 చిత్రగానం, 8-00 మద్రాసు ఎ వలె, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 వాద్యసంగీతం. 9-00 అంగ్లంలోవార్తలు, 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 అంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, జనగణ మన ప్రసారసమాప్తి.



సంకమాగులూరు పంచాయతీ సమితిలో నాగార్జునసాగర్ ఆయకట్టుదార్ల సుద్దేశించి రెవెన్యూడోర్టు నాగ్లవమెంబరు శ్రీ ఐ. జె. నాయుడు ప్రసంగిస్తున్న దృశ్యం. గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నంను కూడా ఫొటోలో చూడవచ్చు.

"తాడేపల్లిగూడెం ఎల్. ఐ. సి. ఆఫీసును తరలించతగదు"

శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 2— స్థానిక లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫీసును ఏలూరుకు తరలించే యత్నాన్ని నిరసిస్తూ, మార్చవద్దని అభ్యర్థిస్తూ మంత్రులకు, అధికారులకు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి చేశారు.

కార్యాలయాన్ని ఏలూరుకు తరలిస్తే ఈ తాలూకాలో 14 వేల మంది పాలసీ హోల్డరులకు, రెండు వందల మంది ఏజంట్లు తదితరులకు అసౌకర్యం కలుగుతుందని భావిస్తున్నారు.

ఈ తరలింపు ప్రయత్నానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం చేయడానికి కొందరు సిద్ధపడుతున్నట్టు తెలుస్తున్నది.

తాడేపల్లిగూడెం, మరి రెండు మూడు స్థలాలలో పనిచేస్తున్న ఎల్. ఐ. సి. కార్యాలయాలను తరలించవద్దని శ్రీ విశ్వనాథం కోరారు.

తాడేపల్లిగూడెంలో పత్రిక సంఘం మహాసభ

తాడేపల్లిగూడెం, జులై 2— రాష్ట్ర పత్రికాప్రతినిధులమహాసభ ఇటీవల ఇక్కడ జరిగినది. రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ టి.వి. రాజులు సభకు అధ్యక్షత వహించగా, దేవాదాయ శాఖమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు సభను ప్రారంభించారు. సర్వశ్రీ సుద్ది సుదర్శనం, తుమ్మలపల్లి వీరభద్రరావు, హరె వెంకట నారాయణ, ఈలి అంజనేయులు ప్రభృతులు ప్రసంగించారు.

సభలో పత్రికలు అమ్మకంపన్ను, ఆహార కల్తీ నిరోధక చట్టం గురించి చర్చించారు.

ఫీమా కంపెనీ శాఖల ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, జులై 2— శ్రీ రామచార్ ఇటీవల ఇక్కడ హిందుస్థాన్ ఫీమా కంపెనీ శాఖ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సుద్ది సుదర్శనం తదితరులు ఉపన్యసించారు. శ్రీ కె.వి. భాస్కరరావు అభినందనలు సమర్పించారు.

శ్రీ పి. రాములు

తాడేపల్లిగూడెం, జులై 2—శ్రీ పుల మాలు రాములు కొండ్రుపోలు పంచాయతీ అధ్యక్షునిగా ఎన్నికై నల్లజర్ల సమితి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసినట్టు అధికారికంగా తెలిసినది.

రాగితీగెల చోరీ నేరంలో శిక్ష

తాడేపల్లిగూడెంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 2— టెలిగ్రాఫ్ రాగి రీగెను అపహరించెన నేరారోపణ చేస్తూ రూరల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. నరసింహారావు మొన్న ఒకనిని అరెస్టుచేశారు.

రెండు కిలోగ్రాముల చోరీ ఆస్తిని అతని నుంచి స్వాధీనం చేసుకున్నారట.

స్థానిక మాజిస్ట్రేటు శ్రీ ఇ. చరదారెడ్డి విందీదునికి అరు నెలల కఠిన శిక్షను విధించారు.

రేపల్లె

రేపల్లె, జులై 2—గత ఏప్రిల్ పిదప రేపల్లె పట్టిప్రోలు పల్లెపాలెం రైలుస్టేషన్ల మధ్య టెలిస్పాన్సు పోలువు టెలిగ్రాఫ్ రాగి రీగెను దొంగిలించాడనే నేరాన్ని విచారించి రేపల్లె అడిషనల్ మున్సిఫ్ మాజిస్ట్రేటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఇటీవల తీర్పు చెబుతూ అరేపల్లికి చెందిన ఒకనికి మూడు నెలల జైలు శిక్షను విధించారు.

న్యాస, స్థానిక శ్రీ దుర్గా విద్యా నికేతన్‌లో కేంద్ర జల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టరు కె.ఎల్. రావు మొన్న సంస్కృత తరగతులను ప్రారంభోత్సవం జరిపారు.

నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.వి.ఎల్. నరసింహం స్వాగత వచనం సమర్పించారు.

శ్రీ ఎన్.వి. యజ్ఞప్రసాద్ గీతా పారాయణం కావించారు. శ్రీ డి.వి.ఎస్.వి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

వైశ్య ప్రముఖులకు బందరులో సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జులై 2— స్థానిక లయన్స్ వైశ్య అసోసియేట్స్, ప్రొఫెషనల్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన వైశ్యప్రముఖులయిన పార్లమెంటు సభ్యులు శ్రీ సుద్ది సుదర్శనం, శాసనసభ్యులు శ్రీ రేదాల బుచ్చిరాజు శేషయ్య, శ్రీ వి. స్థానిక ప్రముఖులు జి. వి. గున్నయ్యశెట్టి గార్లకు మొన్న సన్మానం జరిగినది.

సభకు సంఘం ప్రెసిడెంటు శ్రీ గుంటా రంగనాయకులు అధ్యక్షత వహించారు. సన్మానితులు ముగురికి కార్యదర్శి శ్రీ మటూరి రమణరావు సన్మాన పత్రాలను, జాతీయ వస్త్రాలను సమర్పించారు.

సన్మానితులు తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతలను తెలుపుతూ వ్యాపారులందరు సమైక్యంగా పనిచేసి, పారిశ్రామిక వాడలను నెలకొల్పవలెనని, అందుకు ప్రభుత్వం, బ్యాంకులు లోన్లు ఇవ్వగలవని సలహా ఇచ్చారు.

శ్రీ కూరాళ్ళ రామచంద్రరావు వందన సమర్పణం కావించారు.

వాటర్ వర్కర్ల యూనియన్

బందరు, జులై 2—స్థానిక మునిసిపల్ వాటర్ వర్కర్ల యూనియన్ మహాసభ మొన్న జరిగింది.

గొడుగుపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంఘం నిధులలో విద్యుద్దీపాలను నెలకొల్పారు.

శ్రీ ఎం. శ్రీహరిరావు సంఘం సమస్యలను వివరించారు.

నూతన సంవత్సరానికి సంఘం అధ్యక్షులుగా శ్రీ జి. వి. వి. సుబ్బరాయశాస్త్రి, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. ఎ. అన్వరుల్లా, శ్రీ నిహెచ్, వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. రామచంద్రరావు, జాయింటు సెక్రటరీగా శ్రీ ఎం. గోవిందరావు, కోశాధికారిగా శ్రీ వి.సి. రాములు, కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీయుతులు నిహెచ్, వీరాస్వామి, ఆర్. సుబ్బారావు, పి. ప్రసాదరావు, ఎ. శ్రీరాములు, కె. మాధవరావు, పి. పోతరాజు, వి. పెంటయ్య ఎన్నికయారు.

వి. టి. సి. ఫండ్సు కంపెనీ 111 వ బ్రాంచి స్థాపన

బందరు, జులై 2— బెంగుళూరుకు చెందిన వి. టి. సి. ఫండ్సు కంపెనీ 111వ బ్రాంచిని మొన్న ఇక్కడ నెలకొల్పారు.

రైసుమిల్లర్లు, డిస్టిల్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి దీనికి ప్రారంభోత్సవం కావించారు.

కంపెనీ ఆర్థిక స్థోమతను ప్రశంసిస్తూ శ్రీ నాయుడు నాగేశ్వరరావు, శ్రీ దుండం సత్యనారాయణమూర్తినాయుడు ప్రసంగించారు.

ప్రధానోపాధ్యాయుని పాఠశాల మార్పు

బందరు, జులై 2—కృష్ణా జిల్లా టీచర్ల నియోజక వర్గంనుంచి శాసనమండలికి పోటీ చేస్తున్న శ్రీ ఎం. వి. కృష్ణారావు జిల్లా పరిషత్తు ఆదేశం నుంచి వైదొలగి చల్లపల్లిలోని ప్రయివేటు హైస్కూలులో ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు.

లోగడ ఆయన పనిచేసిన కాటూరు హైస్కూలులో స్కూలుఫైనల్ విద్యార్థులు నూటికి నూరు మంది కృతార్థులయారు.

సీతంపేట పంచాయతీ సమితి

లెఫ్ట్ కమ్యూనిస్టు అభ్యర్థునిపై అవిశ్వాస తీర్మానం ఆమోదం

పాలకొండ, జులై 2 — శ్రీకాకుళం జిల్లా సీతంపేట గిరిజన సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. స్వామినాయుడుపై అవిశ్వాస తీర్మానం 25-4 ఓట్ల తేడాతో గెలిచింది. శ్రీ స్వామినాయుడు అతివాద కమ్యూనిస్టు. శ్రీ స్వామినాయుడుపై మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి. హయగ్రీవరావు నాయకత్వాన ప్రదర్శిస్తున్న ఫ్రంట్ ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ ఫ్రంటులో మితవాద కమ్యూనిస్టులు, కాంగ్రెసువాదులు, ఇండిపెండెంట్లు వున్నారు.

పెదపులివర్రులో పిల్లలకు పోలియో రగిలిస్టులు వార్త

తెనాలి, జులై 2— రేపల్లె తాలూకా పెదపులివర్రులో కొందరు పిల్లలకు పోలియో వ్యాధి తగిలినదనే సమాచారం తెలుసుకొని, ఆర్. డి. ఓ, తెనాలి రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంటు శ్రీ ఐ. నరసింహారావు అక్కడ పరిస్థితిని విచారించి, ఆ గ్రామంలోని బాల బాలికలకు ఉచితంగా పోలియో వేక్సిన్ ఇవ్వడానికి ఏర్పాట్లను చేశారు.

రేపల్లె బి. డి. ఓ శ్రీ రామారావు, సమితి వైద్యాధికారి సహకారంతో వెయ్యిమంది పిల్లలకు పోలియో వేక్సిన్ ఇచ్చారు.

తెనాలి రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ శ్రీ ఆర్. రామిరెడ్డి, పెదపులివర్రు పంచాయతీ సర్పంచ్, విలేజ్ మున్సిఫ్ కూడా హాజరయారు.

గుడివాడలో శ్రీ పుప్పాల భక్తవత్సలుడు మృతి

గుడివాడ, జులై 2— నాటక కళా సేవా పరాయణుడు, కీర్తిశేషులు శ్రీ పి. సూరిదాసు అన్నగారు శ్రీ పుప్పాల భక్తవత్సలుడు (పెద్దయ్య) కాన్సరు వ్యాధితో గత నెల 22 వ తేదీన మృతి చెందారు.

స్థానిక కళా సమితివారు అయన కుటుంబానికి తమ గాఢ సంతాపాన్ని తెలియచేశారు.

ఆదివాసి, విముక్త, సంచార జాతుల విద్యార్థుల హాస్టళ్లు

గుర్తింపుకై ప్రభుత్వానికి కృష్ణాజిల్లా సంఘం అభ్యర్థన

కంకిపాడు, జులై 2—కృష్ణాజిల్లాలో సుమారు లక్ష జనాభాగల ఆదివాసి, విముక్త, సంచార జాతుల దాల దారిలకు విద్యా బోధన నిమిత్తం గత సంవత్సరం జిల్లాలో ఈ జాతుల కార్యకర్తల

ప్రతి ఆరు గ్రామాలకు ఒక పోస్టాఫీసు

ప్రస్తుతం ఏర్పడినట్టు కేంద్రమంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ వెల్లడి

బ్రాహ్మంపూర్ చారస్తా (బీహార్), జులై 2 —

దేశంలోని ప్రతి ఆరు గ్రామాలకు ప్రస్తుతం ఒక పోస్టాఫీసు వున్నదని, ఒక పోస్టాఫీసు సగటున 11-8 చదరపు మైళ్ళ ప్రాంతానికి సేవ చేస్తున్నదని కేంద్ర కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ తెలియజేశారు.

నిన్న ఇక్కడ ఒకపోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టరు రామ్ సుభగ్ సింగ్ పై విధంగా అన్నారు. ఈ పోస్టాఫీసు ప్రారంభం కావడంతో ప్రస్తుతం దేశంలోని పోస్టాఫీసుల సంఖ్యలక్షఅయింది.

సహర్సాజిల్లాలో బ్రాహ్మపూర్ చారస్తా పట్టణంలో ఈ పోస్టాఫీసును ప్రారంభించడం జరిగింది.

పోస్టల్ శాఖ 1854 లో అవతరించినప్పుడు, దేశంలో పోస్టాఫీసుల సంఖ్య 662 మాత్రమేనని, సంవత్సరానికి 120 లక్షల పోస్టల్ వస్తువులను బట్వాడా చేయడం జరిగేదని కాని స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో 22 వేల పోస్టాఫీసు లున్నవని, 226 కోట్ల పోస్టల్ వస్తువులను బట్వాడా చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కాని ఇప్పుడు తంతితపాలా శాఖ మరింత అభివృద్ధిని సాధించినదని, పోస్టల్ సౌకర్యాలు విస్తరణ చురుగుగా సాగుతున్నదని, ఇప్పుడు దేశంలో లక్ష పోస్టాఫీసులు ఏర్పడినవని డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ వివరించారు.

పోస్టల్ ట్రాఫిక్ కూడా సాలీనా 644 కోట్ల వస్తువులకు పెరిగినదని ఆయన అన్నారు.

తమిళంలో ఎన్. సి. సి. ఉత్తర్వులు

కేంద్రంతో సంప్రతిస్తున్నట్టు శ్రీ అన్నాదురై వివరణ

మదురై, జులై 2— ఆహారం సబ్సిడీకి సంబంధించి తాను కేంద్రాన్ని సహాయాన్ని కోరినప్పుడు, తన కర్య "సహేతుకం" కాదని పెక్కుమంది భావించారని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మొన్న పత్రికలవారితో మాట్లాడుతూ వివరించారు.

ఆహారం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వాలు చేసే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనకు తీసుకోవాలని ద్వితీయ ఫైనాన్స్ కమిషన్ నిర్దిష్టంగా సూచించనదని, అందువల్ల కేంద్రాన్ని తమ సహాయం కోరడంలో "సహేతుకం" కాని దేదీ లేదని శ్రీ అన్నాదురై స్పష్టం చేశారు.

తక్కువ ధరకు బియ్యం లభ్యంచేసే పథకాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించే అవకాశాలున్నవా అని ప్రశ్నించగా, ఈ ఏడాది పంటల రాబడిపైన కేంద్రంనుంచి ఆశ్యమ ధ్యేయ సహాయం పైనను ఇది ఆధారపడి వున్నట్టు శ్రీ అన్నాదురై వివరించారు.

ఎన్. సి. సి లో హిందీ ఉత్తర్వులను తమిళంలోనికి మార్చుచేసే విషయంపై కేంద్రంతో రాష్ట్రప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్టు శ్రీ అన్నాదురై తెలియజేశారు. ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం గైకొనడం జరగలేదని ఆయన చెప్పారు.

"అమెరికా స్థాయికి ఇండియా రావాలి"

ఢిల్లీ సభలో డాక్టర్ కొఠారి అభిభాషణ

న్యూఢిల్లీ, జులై 2— కనీసం ముప్పయి సంవత్సరాలలో కనుక అమెరికా, రష్యా, చైనాదేశాల స్థాయికి మనదేశం రాకపోతే గత చరిత్రలో కలిసిపోక తప్పదని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టరు డి. ఎస్. కొఠారి అన్నారు.

నిన్న జరిగిన ఢిల్లీ విద్యార్థుల యువజనోత్సవ సభను ప్రారంభిస్తూ డాక్టర్ కొఠారి ఇలా అన్నారు.

నేటి విద్యార్థులైన యువతరం చాలా అదృష్టవంతులైనదని, దేశాన్ని పటిష్ఠవంతం చేయడానికి వలసినంత సాంకేతిక వైజ్ఞానిక సదుపాయాలున్నాయని ఆయన పేర్కొన్నారు

యు. పి. లో. కాంగ్రేసేతర పార్టీల ఫ్రంట్ ఏర్పాటు

ప్రతిపాదన

లక్నో, జులై 2—

రాష్ట్రంలో అన్ని కాంగ్రేసేతర పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటుకావాలని సంయుక్తసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఉగ్రసేన్ చేసిన ప్రతిపాదనను ఉత్తరప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ నిన్న త్రోసిపుచ్చింది.

జనసంఘం2 భారతీయ క్రాంతిదళ్‌లు ఈ ప్రతిపాదనను ఇదివరకే తిరస్కరించాయి.



మంత్రి శ్రీ అరిగె రామస్వామి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘ సమావేశానికి హైదరాబాదు సెక్రటేరియట్‌లో జూన్ 27 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

మంత్రి శ్రీ థామస్‌పై శ్రీ నంబూద్రిపాద్ ఆరోపణలు

కేరళ జనసంఘం విమర్శ

కొట్టాయం, జులై 2— కాంగ్రెసు, కేరళ కాంగ్రెసు పొత్తులో మార్క్సిస్టేతర ప్రభుత్వం ఏర్పాటుకు రైట్ కమ్యూనిస్టు మంత్రి శ్రీ టి. వి. థామస్ కుట్ర చేస్తున్నట్టు మార్క్సిస్టు ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ ఇటీవల చేసిన ఆరోపణలవల్ల యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సుస్థిరత్వంపట్ల ప్రజలలో విశ్వాసం సడలిపోతున్నదని కేరళ ప్రదేశ్ జనసంఘం మొన్న ఇక్కడ విమర్శించింది.

రెండురోజుల పార్టీ వర్కింగ్‌కమిటి సమావేశం నిన్నటితో ఇక్కడ ముగిసింది. మంత్రివర్గాన్ని పతనం నొందించడానికి కాంగ్రెసుకు యునైటెడ్‌ఫ్రంట్ భాగస్వాముల తర్కలు బాహాటంచేస్తున్నట్టు ఈసమావేశంలో ఒకతీర్మానం ఆమోదించటం జరిగింది.

ఒక మంత్రిపై బాహాటంగా తీవ్రమైన ఆరోపణలుచేయడంద్వారా, రాష్ట్రప్రజలను ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ మోసపుచ్చుతున్నారని జనసంఘం విమర్శించింది.

గోండియాలో యోగ పాఠశాల

కేంద్ర మంత్రి త్రిగుణ్ సేన్‌చే ప్రారంభోత్సవం

గోండియా (విదర్భ) జులై 2— యోగ ఇంటర్నేషనల్ వారు నెలకొల్పిన శివానంద పబ్లిక్ స్కూలుకు కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

యోగ విద్యపై పాఠాలుచెప్పే మొదటి విద్యాసంస్థ దేశంలో ఇదే. ఈ సంస్థలో అన్ని సబ్జక్టులు నేర్పుతారు. కాని, యోగ విద్యకు ప్రత్యేక ప్రాధాన్య మివ్వబడుతుంది.

ఈ సంస్థలో 4—15 సంవత్సరాల మధ్య వయస్సుగల విద్యార్థులనే చేర్చుకుంటారు. ఈ యేడాది 80 మందిని చేర్చుకుని, క్రమేణా ఈ సంఖ్యను 60కి పెంచుతారు.

కొఠారి కమిషన్ సిఫారసుల అమలు

చతుర్థ ప్రణాళికలో ప్రాముఖ్యం పొందగలదని విద్యామంత్రి సేన్ వివరణ

రాయపూర్, జులై 2—

విద్యాసంఘం సిఫారసులలోని ఆదర్శాత్మకమైన అంశాలను అమలుపరచడానికి అనువుగా నాల్గవ విద్యాప్రణాళిక రూపొందించబడుతున్నదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నిన్న ఇక్కడ విలేకరులతో అన్నారు.

రాయపూర్ మీదుగా వెడుతున్న సందర్భంలో అయనతో తీసియున్న ఇంటర్వ్యూలో అలా అన్నారు.

వృత్తివిద్యలకు కీలక గరపే కీలక విద్యా సంస్థల పట్ల కేంద్ర ప్రభుత్వం కొంత ఉదారవైఖరి చూపుతుందని అయన తెలియజేశారు.

నూతన విద్యా విధానాన్ని ఇంకా పలు రాష్ట్రాలలో అమలు పరచవలసి వుందని డాక్టర్ సేన్ పేర్కొన్నారు.

ప్రస్తుత పరీక్ష విధానాలను మార్పు చేయవలసిన అవశ్యకత వుందని అయన వ్యాఖ్యానించారు.

ఫిల్మ్ కౌన్సిల్

మద్రాసు సినీ పారిశ్రామికులతో శ్రీ కె. కె. షా జులై 7 న చర్చలు

మద్రాసు, జులై 2— కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ కె. కె. షా జులై 7 న ఇక్కడకు వచ్చినపుడు "ఫిల్మ్ కౌన్సిల్" గురించి చర్చలు జరుపుతారు. బొంబాయి ఫిల్మ్ పారిశ్రామికులతో అయన ఇదివరకే చర్చలు జరిపారు.

"అయుల్లారో నా విధేయులు"

బక్షీముల్లా మహమ్మద్ వివరణ

శ్రీనగర్, జులై 2—తన నాయకత్వాన గం ఆతీయ మహాసభకు. షేక్ అబ్దుల్లాకు చెందిన ప్లెబిసైట్ ప్రంటు మధ్య ప్రాథమిక విభేదాలుకలవని, అందువల్ల తనవారు ప్లెబిసైట్ ప్రంటు సమ్మిళితంకావాలని ఆశ కాశం లేనేలేదని కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీముల్లా మహమ్మద్ నిన్న ఇక్కడ స్పష్టంచేశారు.

ఈ మేరకు ఒక ఢిల్లీ దిన పత్రికలో వచ్చిన వార్తను అయన ఖండించారు. 'మాకు సంబంధించినంతవరకు ఇండియాలో కాశ్మీర్ విలీనీకరణ పూర్తి అయింది. దానికి తిరుగు లేదు. కాగా, ప్లెబిసైట్ ప్రంట్ దీన్ని తిరగదోడాలని కోరుకున్నారో" అని అయన విమర్శించారు.

తమ పార్టీ సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యాలను కట్టుబడి వుంటుందని అయన చెప్పారు. ఆర్టికల్ మహాసభ దుర్బలమైనదని అది ప్రంటు సమ్మిళిత మౌతున్నప్పుడూ నర్తనది కాదని, తమ అవర్నాలు, కార్యక్రమం ప్రంటు భిన్నమైనవని అయన చెప్పారు.

తమ పార్టీ నుంచి కొందరు ఇతర పార్టీలకు వెళ్ళడం పట్ల బక్షీ ఎలాంటి అందోళనను వ్యక్తం చేయలేదు. కాంగ్రెసు నుంచి కూడా తమ పార్టీలోకి చాలామంది వస్తారని అయన అన్నారు.

జమూ నుంచి మూడు వందల మందికి పైగాను, కాశ్మీర్‌లోయ నుంచి 150 మందికి పైగాను తమ పార్టీలో చేరారని అయన పేర్కొన్నారు.

ఢిల్లీలో అగ్నిప్రమాదం

ఇద్దరు అగ్నిమాపకులకు తీవ్రగాయాలు

న్యూఢిల్లీ, జులై 2— నిన్న ఇక్కడ కనాట్‌ప్లేస్ ప్రాంతంలోని ఎవర్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదం జరిగింది.

పంటలను గ్యాస్‌చేత అల్పతాపానికి ప్రయత్నించగా అగ్నిమాపక దళంలోని ఇద్దరు అగ్నిమాపకులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒకరికి ప్రమాదకరమైన గాయలు తగిలాయి.

నాలుగు గంటలసేపు సినిమాహాల్సు, దుకాణాలు అన్నిటా విద్యుత్ సరఫరా ఆగిపోయింది.

పాత ఢిల్లీ నగరంలోని ఫైబర్‌పాస్ ప్రాంతంలో నిన్న రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ప్లాస్టిక్ షీట్ల నిల్వలు తగులబడిపోయాయి.

గంటసేపు మంటలతో హోరాహోరీ పోరాడిన అనంతరం అగ్నిమాపకదళం వారు మంటలను అదుపులోకి తెచ్చారు.

ఉ థాంట్ ఆహ్వానానికి చైనా తిరస్కృతి

సమితితో ఎట్టి సంబంధాలు లేనందున, జినీవా సభకు హాజరుకాబోమని ప్రకటన

ఐక్యరాజ్యసమితి, జులై 2—

సమితి ఆధ్వర్యంలో జినీవాలో జరుగనున్న అణ్వస్త్రరహిత మహాసభకు హాజరు కావలసిందిగా ఉ థాంట్ పంపిన ఆహ్వానాన్ని అంగీకరించడానికి చైనా నిరాకరించినట్టు సమితి అధికారి ఒకరు తెలియజేశారు.

జినీవాలో అగస్టు 29 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరగనున్న అణ్వస్త్ర రహిత దేశాల మహాసభకు పరిశీలకునిగా హాజరు కావలసిందిగా చైనీస్ కమ్యూనిస్టులను ఆహ్వానిస్తూ గత వారంలో పీకింగ్‌కు ఉ థాంట్ ఒక టెలిగ్రాం పంపారు.

పీకింగ్ టెలిగ్రాఫ్ ఆఫీసు నుంచి శనివారంనాడు ఈ క్రింది సమాచారం తమకు అందినట్టు సమితి అధికారి తెలియజేశారు.

"ఐక్యరాజ్యసమితితో చైనాకు ఏ విధమైన సంబంధ బాంధవ్యాలు లేవు. అందువల్ల జూన్ 25 వ తేదీన ఉ థాంట్ పంపిన ఆహ్వానాన్ని మేము అంగీకరించడానికి నిరాకరిస్తున్నాము."

జినీవా సమావేశంలో ప్రపంచంలోని అణ్వస్త్ర సంపన్న దేశాలగు అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్సులతో సరిసమానమైన గౌరవ ప్రతిపత్తులు చైనాకు లభించి వుండేదని సమితి అధికారి తెలిపారు. సమావేశం కార్యక్రమాలలో పాల్గొనే హక్కుకూడా చైనాకు వుండేదని. అయితే ఓటు చేయడానికి మాత్రం అధికారం వుండేదికాదని అయన వివరించారు.

సమితి సభ్యులుగా ప్రపంచంలోని నాలుగు అణ్వస్త్ర సంపన్న దేశాలకు ఈ ఆహ్వానాలు అందాయి.

"జనీవా సమావేశంలో పాల్గొనే విషయమై మీ అభిమతాన్ని త్వరితంగా నాకు తెలియజేయవలసింది"గా సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ చైనా ప్రధాని చౌ ఎన్-లైకు పంపిన సందేశంలో పేర్కొనడం జరిగింది.

అహ్వానాన్ని అంగీకరించడానికి నిరాకరిస్తున్నట్లు తెలుపుతూ పీకింగ్ టెలిగ్రాఫ్ ఆఫీసు నుంచి అందిన సమాచారం తప్ప, చౌఎన్-లై నుంచి స్వయంగా ఎట్టి సమాధానం తమకు చేరలేదని సమితి ప్రతినిధి తెలియజేశారు. అయితే ఈ సమాధానాన్ని, అధికారపత్రాన్ని అహ్వానాన్ని నిరాకరించినట్టుగానే ఉథాంట్ పరిగణించవలసిరని అయన చెప్పారు.

"ఉ థాంట్ ప్రస్తుతం తూర్పుయూరప్‌లో పర్యటిస్తున్నారు. అయనకు చైనా నిరాకరణ విషయం గురించి తెలియజేయడం జరిగింది, అయన దానిపై ఎట్టి వ్యాఖ్య చేయలేదు" అని సమితి ప్రతినిధి వివరించారు.

జాతీయ సమైక్యతకు మహారాష్ట్ర కృషి

తన జన్మదినోత్సవ సభలో శ్రీ నాయక్ వివరణ

బొంబాయి, జులై 2—జాతీయ సమైక్యతను రాష్ట్రంలోని ప్రజల లాభకేరాలకు తమ ప్రభుత్వం తాయశక్తుల కృషి చేస్తుందని మహారాష్ట్రప్రజలకు, బొంబాయి పౌరులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ నిన్న హామీ ఇచ్చారు.

శ్రీ నాయక్ 58 వ జన్మదినోత్సవ అభినందన సభలో అయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని విద్రోహకర శక్తుల నణచివేయడానికి ప్రభుత్వం పటిష్ఠంగా జంకదని అన్నారు.

శివసేనవంటి సంస్థలకు అనవసర ప్రాముఖ్యం ఇవ్వబడదని పత్రికలకు అయన కోరారు.

పాకిస్థాన్ ఉపరాష్ట్రపతి పదవీ సంపర్కం

ఫిరోజ్‌పూర్, జులై 2— ఫిరోజ్‌పూర్ జిల్లాలోని చెగలపురంలో లోని హుసైనీ వాలాలో అమరవీరుల అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన పాకిస్థాన్ ఉపరాష్ట్రపతి మొన్న సంధ్యలో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావడానికి చేయవలసిన పనులు చర్చించి, ఇరు పక్షాలు దాటి లేదుపడానికి చెప్పారు.

ఈ ఉపరాష్ట్రపతి చర్చలకు ఇచ్చిన ప్రాధాన్యతకు భారత ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

చైనాలో సాంస్కృతిక విప్లవం పరిణామాలు

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులలో సగంమందిని తొలగించినట్టు "టాస్" వెల్లడి

న్యూఢిల్లీ, జులై 2—

సాంస్కృతిక విప్లవం ప్రారంభమైనప్పటినుంచి చైనీస్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులలో సగం మందికి పైగాను, పార్టీ సెంట్రల్ కమిటీలో మూడింట రెండు వంతుల సభ్యులను అవమానపరచడం, వారిని బర్తరఫ్ చేయడం జరిగినట్టు సోవియట్ వార్తా సంస్థ 'టాస్' ప్రకటించింది.

చైనీస్ పార్టీ అవతరణకు సంబంధించిన 47 వ వార్షికోత్సవంపై జరిగిన వ్యాఖ్యానంలో "టాస్" పై విషయాన్ని తెలిపింది.

"బూర్జువాలు, రాజకీయ జూదరులు" అయిన మావో పక్షీయులు, పార్టీ రాష్ట్ర కమిటీలకు చెందిన 45 వంతు ప్రథమ, ద్వితీయ కార్యదర్శులలో తొమ్మిదివంతిని తప్పు, తక్కిన వారందరిని "విప్లవకారులుగా" ప్రకటించినట్టు టాస్ వివరించింది.

చైనాలోని దక్షణాది రాష్ట్రాలలో ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణలను "అంతర్యుద్ధం"గా చైనీస్ పత్రికలు అభివర్ణిస్తున్నట్టు టాస్ తెలిపింది.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో 20 వేలమంది క్వాంగ్సీ-క్వాంగ్ ప్రాంతంలోని ఓజే పట్టణంలో 12 వందల మంది చంపబడినట్టు కాంటన్‌లోని పశ్చిమ పత్రికలు వ్రాసినట్టు టాస్ ఉదహరించింది.

చైనీస్ పార్టీ వార్షికోత్సవం సందర్భంగా పీకింగ్‌లో ఎట్టి ఉత్సవాలు నిర్వహించే సూచనలు కానరావడం లేదని సోవియట్ వార్తా సంస్థ వివరించింది.

హనోయ్ నేటులాగ నుంచి వస్తున్న పీకింగ్ అతిథులు "చైనీస్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ" పేరున సంతకంచేసే వస్తువున్నప్పటికి, మొత్తం "సాంస్కృతిక విప్లవం" పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధమేనని టాస్ పేర్కొన్నది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం

వాషింగ్టన్‌లో సంతకాలు చేసిన వివిధ దేశాలు

వాషింగ్టన్, జులై 2—అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై నిన్న వాషింగ్టన్‌లో ఈ క్రింది దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్, నేపాల్, నార్వేలియా, బల్గేరియా, అఫ్ఘనిస్థాన్, లావోస్, ఉనీసియా, బెల్జియం, ఆస్ట్రేలియా, డామినికన్ రిపబ్లికన్, ఘనా, కాడమూరియా: హాయిటీ, సైప్రస్, రిపబ్లిక్ ఆఫ్ చైనా, మెక్సికో, పోర్చుగీస్ పరాగ్వే, ఇరాన్, గ్రీస్, మలేసియా, హంగరీ, కొలంబియా, న్యూజిలాండ్, రుమేనియా, సైబీరియా, విల్ శాల్వెడార్, నార్వే, పోలెండ్, మారిషస్, డెన్మార్క్, సెనెగల్, చెకోస్లవాకియా, పెరూ, నైజీరియా, పోలెండ్, నైజీరియా, బల్గేరియా, చెనిజులా, నికారగో, పెరూ, కోస్టారికా, దక్షిణవియత్నాం ఉరుగ్, సింహళం, టోగో, ఫిన్‌లాండ్, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, కీన్యా, దార్జిలింగ్, హోండూరస్, బవరీషస్టు, దహోమీ

రాష్ట్రపతిచే జులై 21న సాలార్‌జంగ్ మ్యూజియం ప్రారంభం

హైదరాబాద్, జులై 2—రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ జులై 21వ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియం ప్రారంభిస్తారు.

అయన ఇక్కడికు జులై 20వ వస్తారు.

ఫైనాన్స్ కమిషన్‌లో చర్చలకు కేరళ ముఖ్యమంత్రి

ఫైనాన్స్ కమిషన్‌లో చర్చలకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ 30 వ తేదీన మీనంలో ఢిల్లీ వెళ్ళినట్టు త్రివేంద్రం వార్త.

ఉత్తర వియత్నాం అధికారితో శ్రీ కోసిగిన్ చర్చలు

స్నేహపూరితమైనవని టాస్ వ్యాఖ్య

మాస్కో, జులై 2—అమెరికాలో పారిస్ శాంతిచర్చలకు హాజరైన ఉత్తర వియత్నాం ఉన్నతాధికారి శ్రీ ఎన్ హాక్ థోను రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ కలుసుకున్నట్టు తెలుస్తున్నది.

శ్రీ థో ఉత్తరవియత్నాం కమ్యూనిస్టు పార్టీ పాలిట్‌బ్యూరో సభ్యులు. హనోయికి తిరిగి వెళుతూ మొన్న రాత్రి మాస్కో వచ్చారు.

కోసిగిన్‌తో అయన జరిపిన చర్చలు స్నేహపూర్వకం అవగాహన పూరితమైనవి గాను టాస్ సంస్థ అభివర్ణించింది.

అయితే శ్రీ తో మ్యుదిన సర్వసాధ్యమైనదేనని, అయన త్వరలోనే పారిస్‌కాలేరని ఉత్తర వియత్నాం అధికారులు పేర్కొన్నారు.

అడ్వర్టయిజింగ్ కాంగ్రెస్ సమావేశం

సింగపూర్‌లో ప్రారంభం

సింగపూర్, జులై 2— సింగపూర్‌లో జరుగనున్న "ఏషియన్ అడ్వర్టయిజింగ్ కాంగ్రెస్" సమావేశానికి నేడు ఇండియాతో సహా 19 దేశాలనుంచి నాలుగు వందల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆసియా వినియోగదారుల కొత్త సరుకుల ప్రవేశానికి ఎదురవుతున్న చిక్కులను చర్చించారు.

మూడు రోజులుగా జరిగే ఈ సమావేశాన్ని సింగపూర్ విదేశాంగ మంత్రి శ్రీ రాజరత్నం ప్రారంభించారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 2—

వెండి 1 కిలోగ్రాము	510.00
10 గ్రాములు	5.15

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తది)

అమ్మబడ్డ	50.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తది)

అమ్మబడ్డ	102.00
నెంబర్లు	115.00

అపరాలు

కందులు	—
మినుములు	104.00
పెసలు	98.00
శనగలు	82.00
చేయశనగ పూవు	233.40

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జులై 2—

చేయశనగ పిలి	34.00
చేయశనగ పూవు	219.00
చేయశనగపప్పు	90.00
అయిదవ పూవు	220.00

హైదరాబాద్ ధరపరులు

హైదరాబాద్, జులై 2—

శ్రీ కె. బుచ్చిరాజు రాయ్ అండ్ కో వారి బర్త నిన్న ధరపరులు ఈ విధంగా వున్నాయి. పోర్ : నెం. (40950)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	77.00 78.00
పచ్చి జొన్నలు	59.00 60.00
పప్పు జొన్నలు	65.00 68.00
కందులు	80.00 100.00
పప్పు కందులు	70 00 80.00
పెసలు	100.00 110.00
మినుములు	100.0 114.00
శనగలు	80.00 81.00
నల్లబెల్లం	— —
ఆముదం	64.00 65.00
పెసర	145.00 180.00
రైస్‌బ్రాన్	64.00 66.00
దోరబాయలు	143.00 185.00
చింతపండు	110.00 160.00
పుట్టగడ్డలు	25.00 81.00
గోధుమలు	117.00 118.00
పప్పు గోధుమలు	— —
మినుములు	68.00 69.00
నువ్వులు	155.00 185.0
ఇలాలనువులు విప్పనివి	— —
ఇలాలనువులు పెట్టెవి	136.00 137.00
మొక్క జొన్నలు	61.00 62.00
బియ్యం	285.00 295.00
అముదాలు	60.00 62.00
ప్రత్తి గింజలు	53.00 54.00
పచ్చి కందిపప్పు	135.00 140.00
విప్పి కందిపప్పు	115.00 125.00
మినపప్పు	150.00 160.00
పెసరపప్పు	145.00 150.00

rinted and Published by K L N Prasad
Andhra Printers Ltd, Vijayawada-2.
Editor: Narla Venkateswara Rao.